
నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 20, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు



# దసరాకి.. ప్రత్యేక బస్సులు

నేటి నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక బస్సులు నడపనున్న ఆర్టీసీ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు బస్సు డిపోలు

సూర్యాపేట డిపో నుంచి అధిక బస్సులు

రద్దీని బట్టి మరింత పెంచే అవకాశం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తెలంగాణ రాష్ట్రంలో దసరా బతుకమ్మ పండుగ, దసరా పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటారు. ప్రతి వీధిలో, వాడలో బతుకమ్మలు తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తారు. అదేవిధంగా దసరా సందర్భంగా దేవీ నవరాత్రులు కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో చేపడతారు. తెలంగాణలో ఎక్కువ రోజులు దసరా సెలవులు కూడా విద్యాసంస్థలకు ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. ఈనెల 21 నుంచి అక్టోబర్ 3 వరకు విద్యాసంస్థలకు దసరా సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వము ప్రకటించింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణాలు చేసే వారి సంఖ్య మరింత పెరుగుతుంది. విద్యాసంస్థలకు నేడు చివరి పని దినం. ఈనెల 21 నుంచి 13 రోజులపాటు దసరా సెలవులు ఇస్తున్నారు. అక్టోబర్ 4న తిరిగి విద్యాసంస్థలు పున ప్రారంభం అవుతాయి. ఈ నేపథ్యంలోనే ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉండటంతో ఆర్టీసీ అధికారులు ప్రణాళికను రూపొందించి అందుకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను దసరా సందర్భంగా నడిపేందుకు నిర్ణయించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ ప్రత్యేక బస్సులు ఈనెల 20 నుంచి

2 లో..






2 లో..

# సహకార సంఘాలకు.. భారీ షాక్..!

గణనీయంగా తగ్గిపోనున్న దాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్య


మహిళా సంఘాలకు పెద్దపీట

అక్రమాలే కొంపముంచాయి

పక్కా ప్రణాళికతో కొనుగోళ్ల ఏర్పాట్లు

భారీ ఆదాయం వనరులను కోల్పోయిన పిఏసిఎస్‌లు

భువనగిరి, (ప్రభాతవార్త) : వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లలో సహకార సంఘాలకు గట్టి షాక్ తగలనుంది. గతంలో వందల సంఖ్యలో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఈసారి గణనీయంగా తగ్గించే ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తుంది .ఇకపై సహకార సంఘాలకంటే మహిళా సంఘాలకు పెద్దపీట వేస్తూ కొనుగోలు బాధ్యతల్లో వారికే ప్రాధాన్యం ఇవ్వనుంది.



# కృష్ణమ్మ.. పరవళ్లు

సాగర్ జలాశయానికి 2,78,066 క్యూసెక్కుల ఇన్ ఫ్లో

587.20 అడుగుల వద్ద జలాశయం నీటి మట్టం

నాగార్జునసాగర్. ప్రభాతవార్త, సెప్టెంబర్ 19

కృష్ణానది పరివాహక ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువనున్న జలాశయాలు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాజెక్టులన్ని నిండి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు.శుక్రవారం సాయంత్రానికి శ్రీశైలం జలాశయం క్రస్ట్ గేట్లు మరియు కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ మొత్తం 2,78,066 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు వచ్చి చేరుతుండటంతో ఎన్ఎస్పి అధికారులు 24 క్రస్ట్ గేట్లలో 18గేట్లను 5 అడుగులు 6గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 2,27,256 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

2 లో..

2లో..

# ఓటర్ల జాబితాలను పారదర్శకంగా సిద్ధం చేయాలి



2వ పేజీలో..

భువనగిరి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

ఓటర్ల జాబితాలను పారదర్శకంగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. అదనపు సీఈఓ లోకేష్ కుమార్ కూడా ఈ సమావేశంలో భాగమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల

# ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్

బొమ్మలరామారం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :

నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లలో త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం మండలం లోని రంగాపురం గ్రామంలో నిర్మాణంలో

## దసరాకి ప్రత్యేక బస్సులు

(మొదటి పేజీ తరువాయి..)

అక్టోబర్ 2 వరకు నడుపుతారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏడు బస్సు డిపోలు ఉన్నాయి. ఆయా బస్సు డిపోల నుండి వివిధ గ్రామాలకు, పట్టణాలకు బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని యాదగిరిగుట్ట బస్సు డిపో నుండి 96 బస్సులు, సూర్యాపేట నుండి 144 బస్సులు, నార్కెట్పల్లి బస్సు డిపో నుండి 36 బస్సులు, నల్లగొండ బస్ డిపో నుండి 89 బస్సులు, మిర్యాలగూడ బస్సు డిపో నుండి 115 బస్సులు, కోదాడ డిపో నుండి 94 బస్సులు, దేవరకొండ బస్ డిపో నుండి 131 బస్సులను బతుకమ్మ, దసరా సందర్భంగా నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. నేటి నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ బస్సులు నడువనున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సూర్యాపేట డిపో నుండి అత్యధికంగా 144 ప్రత్యేక బస్సులను నడపనున్నారు. ఆ తర్వాత దేవరకొండ బస్ డిపో నుండి 131 బస్సులు నడిపేందుకు నిర్ణయించారు. అతి తక్కువగా నార్కెట్ పల్లి బస్సు డిపో నుండి 36 బస్సులు మాత్రమే నడపనున్నారు. ఏడు డిపోల నుండి ఈనెల 20న 50 బస్సులు, 21న 50 బస్సులు, 22న 55 బస్సులు, 23న 50 బస్సులు, 24న 50 బస్సులు, 25న 50 బస్సులు, 26న 60 బస్సులు, 27న 65 బస్సులు, 28న 65 బస్సులు, 29న 70 బస్సులు, ముప్పయిన 65 బస్సులు, అక్టోబర్ 1న 65 బస్సులు, అక్టోబర్ రెండు న పది బస్సుల చొప్పున నడిపించనున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా హైదరాబాదులోని దిల్సుక్నగర్, సాగర్ రింగ్ రోడ్డు, ఉప్పల్ క్రాస్ రోడ్డు, ఎల్బీనగర్ తదితర ప్రాంతాల్లో ఆయా డిపోల నుంచి ఆర్టీసీ అధికారులు బస్సులను అందుబాటులో ఉంచుతారు. ప్రయాణికుల రద్దీని బట్టి అప్పటికప్పుడు బస్సుల సంఖ్యను మరింత పెంచేందుకు నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక బస్సులతో ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంటుంది. మహాలక్ష్మి పథకం కింద మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఇప్పటికే రద్దీ విపరీతంగా ఉంది. దసరా బతుకమ్మ సందర్భంగా ప్రయాణించే మహిళల సంఖ్య మరింత పెరుగనుంది. ఈ క్రమంలోనే ముందస్తుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపనున్నారు. నేటి నుంచి ప్రత్యేక బస్సులు రోడ్డుపైకి రానున్నాయి. దసరా సెలవులు కావడంతో వివిధ ప్రాంతాలకు ప్రయాణించే వారి సంఖ్య కూడా పెరుగుతుంది. రద్దీని తట్టుకోవాలంటే ప్రత్యేక బస్సులు నడపక తప్పదు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా వారి సౌకర్యం నిమిత్తం ప్రతి సంవత్సరం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. గత సంవత్సరం కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఏడు బస్సు డిపోల నుండి ప్రత్యేక బస్సులు నడపగా ఆర్టీసీకి కోట్లలో ఆదాయం వచ్చింది. ఈసారి కూడా మరింత ఆదాయాన్ని పెంచుకునే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. బతుకమ్మ పండుగ ఈనెల 21న ప్రారంభమవుతుంది. దూర ప్రాంతాల్లో ఉన్నత విద్య చదువుకుంటున్న బాలికలు, యువతులు తమ స్వగ్రామాలకు చేరుకుంటారు. తమ తల్లులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారు. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల నుండి స్వగ్రామాలకు చేరుకోవాలంటే ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ ప్రత్యేక బస్సులు నడపనున్నారు. బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చేందుకు ఇప్పటినుంచే గృహాల్లో మహిళలు ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. ఈసారి మంచి వర్షాలు కురవడంతో పూల చెట్లు, పండ్ల చెట్లు వివిధ రకాల చెట్లు ఏపుగా పెరిగాయి. దీంతో మహిళలకు వివిధ రకాల పూలకు ఎలాంటి ఇబ్బంది కలగదు. తంగేడి చెట్లు కూడా ఏ పుగా పెరిగాయి. ఈ క్రమంలో మహిళలందరూ బతుకమ్మలను ఎత్తుగా పేర్చేందుకు సిద్ధమవుతున్నారు. నేటి నుంచి ఇక రహదారులు రద్దీగా మారనున్నాయి.

## సహకార సంఘాలకు భారీ షాక్ ..!

(మొదటి పేజీ తరువాయి..)

### మహిళా సంఘాలకు పెద్దపీట

ధాన్యం కొనుగోళ్లలో ఇప్పటికే విజయవంతమైన అనుభవాన్ని సొంతం చేసుకున్న మహిళా సంఘాలకు, రాబోయే వానాకాలం సీజన్లో ధాన్య ం కొనుగోళ్లలోనూ అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది .పారదర్శకంగా కొనుగోళ్లు జరుగుతాయన్న నినాదంతో మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తున్న అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

### అక్రమాలే కొంపముంచాయి...

ఇప్పటి వరకు సహకార సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కొనుగోళ్లలో అక్రమాలు, అవకతవకలు, తప్పుడు గణాంకాలు ఎక్కువగా చోటు చేసుకోవడం వల్ల రైతులకు ఇబ్బందులు ఏర్పడ్డాయని అధికారులు గమనించారు. బరువుల్లో తారుమారు కావడం, తేమ శాతం పేరుతో రకరకాల ఆటంకాలు తలెత్తడంతో రైతాంగం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కారణంగానే సహకార సంఘాలపై ప్రభుత్వానికి నమ్మకం తగ్గిందని చెబుతున్నారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తేకపోయినా తెచ్చినట్లు రికార్డులు సృష్టించడమే కాకుండా రైతులు ధాన్యం అమ్మినట్లు, బోగస్ ట్రక్ సీట్లు సృష్టించి ప్రభుత్వ ఖజానాకు సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కొనుగోలు కేంద్రాలు సెంటర్ నిర్వాహకులు జిల్లా అధికారులను బురిడీ కొట్టించిన సంఘటన సైతం జిల్లాలో ఉన్నాయి.

### పక్కా ప్రణాళికతో కొనుగోళ్ల ఏర్పాట్లు...

ఈసారి ఏవైనా అవకతవకలు జరగకుండా పక్కా ప్రణాళిక సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు. మండలాల వారీగా రైతుల ధాన్య ం అంచనాలు, తగిన కేంద్రాల అవసరం, రవాణా సదుపాయాలు వంటి అంశాలపై స్పష్టమైన రోడ్మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. అంతేకాక, డిజిటల్ పద్ధతులు వినియోగిస్తూ రైతులకు చెల్లింపులు నేరుగా ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి.

### రైతుల్లో మిశ్రమ ప్రతిస్పందన..

మహిళా సంఘాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంపై రైతుల్లో మిశ్రమ ప్రతిస్పందన వ్యక్తమవుతోంది. కొందరు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తుంటే, మరికొందరు సహకార సంఘాలే గ్రామీణ రైతులకు బాగా దగ్గరగాఉంటాయని అభిప్రాయపడుతున్నారు.సహకార సంఘాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలని మహోన్నత లక్ష్యం తో గత ఎనిమిది సంవత్సరాల నుంచి సహకార సంఘాల ద్వారానే రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ వస్తుంది. కింటాలు ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు ఎగుమతి చేసినందుకు క్వింటాలకు ప్రభుత్వం నుంచి రూ.32 .50 పైసలు చొప్పున కమిషన్ సహకార కేంద్రాల ఖాతాలో జమ అయ్యేది. 2017 18 ఖరీఫ్ సీజన్ నుంచి 2024 25 రబి పంట కాలం మధ్యలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 36,22, 997 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి ఖరీదు చేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి .

### గణనీయంగా తగ్గిపోనున్న కొనుగోలు కేంద్రాలు..

కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల్లో కొంత మంది చేసిన అక్రమాల పుణ్యమా అంటూ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్య వానకాలం సీజన్ లో గణనీయంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో తగ్గనుంది. దీనికి అంతటికి ప్రధాన కారణం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోప భూయిష్టంగా మారినందునే అనేక అక్రమాలు ,అవకతవకలు వెలిగి చూసాయి. బోగస్ రైతుల పేరిట ట్రక్ షీట్లను తయారుచేసి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తూకం వేయకపోయినా వేసినట్లు కనికట్టు లెక్కలు చూపుతూ అడ్డంగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంగెం గ్రామంలో దొరికి ,అందుకు బాధ్యులైన అక్రమార్కులు రెడ్ హ్యాండెడ్ గా సంబంధిత అధికారులకు దొరికిపోయారు. 2021 వానకాలం సీజన్లో తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో స్థానిక సెంటర్ ఇంచార్జి, అప్పటి పాలకవర్గ సభ్యులు కొంతమంది సుమారుగా 20 లక్షల రూపాయల డబ్బులను తమ ఖాతాల్లో జమ చేసుకున్నారని ఫిర్యాదులు వెల్లడంతో సంబంధిత శాఖ అధికారులు సైతం విచారణ చేసి వచ్చిన ఆరోపణలు నిజమేనని దిగ్గు తేల్చినట్లు తెలుస్తుంది. ఇటువంటి సంఘటనలు మరువక ముందే జిల్లాలో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో తరచు అక్రమాలు ,అవకతవకలు చోటు చేసుకుం టుండడంతో చేసిన శ్రమ అంతా వృధా అవుతుందని జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాబోయే సీజన్ లో ప్రాథమిక సహకార పరపతి కేంద్రాలకు తగ్గించి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలు మరిన్ని పెంచేలా సంబ ంధిత అధికారులకు కార్యాచరణ రూపొందించాలంటూ మౌఖిక ఆదేశాలు వెళ్లినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

### పిఎసిఎస్ ల ఆధ్వర్యంలో ఇప్పటివరకు కొనుగోలు ఇలా...

త్వరలో ప్రారంభం కానున్న వానకాలం దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లల్లోసహకార సంఘాలకు కొనుగోలు కేంద్రాల సంఖ్య భారీగా తగ్గనున్నాయి. 2021 22 ఖరీఫ్ సీజన్లో 278 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే అందులో 182 ప్రాథమిక సహకార కేంద్రాలకే,అదే 2021 22 సంవత్సరంలో ఏర్పాటుచేసిన రబీ సీజన్లో 287 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తే అందులో 197 కేంద్రాలు పీఏసీఎస్ లకే కేటా యించారు. ఖరీఫ్ 2022 23 సంవత్సరంలో 303 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తే అందులో 210 సహకార సంఘాలకే ,రబీ 202223 సంవత్సరంలో 320 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తే వాటిలో 228 కేంద్రాలు సహకార సంఘాలకే, ఖరీఫ్ 2023 24 సంవత్సరంలో 274 కేంద్రాలు ఏర్పాటు చేస్తే అందులో 182 కేంద్రాలు పిఎసిఎస్ లకే కేటాయించారు .రబీ 2023 24 సంవత్సరంలో 317 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే అందులో 220 కేంద్రాలు సహకార కేంద్రాల ఆధ్వర్యంలో కొనసాగాయి. అదే 202425 రబీ సీజన్లో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే అందులో 237 కొనుగోలు కేంద్రాలు పిఎసిఎస్ ఆధ్వర్యంలోని కొనసాగాయి. ప్రస్తుతం వచ్చే వానకాలం సీజన్ లో 325 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా అధికార యంత్రాంగం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తుంటే అందులో కేవలం సహకార సంఘాలకు 81 కేంద్రాలు మాత్రమే కేటాయించేలా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలు స్తుంది .ఇందులో 14 ఎఫ్ పి ఓ కేంద్రాల మినహా మిగిలిన కేంద్రాలన్నీ ఐకెపి కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసేలా చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులకు రెవిన్యూ అదనపు కలక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

## కృష్ణమ్మ పరవళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 587.20 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 305.6242 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,292 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 9500 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 8629 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2400 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 300క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ నుండి మొత్తం 2,81,377 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## ఓటర్ల జాబితాలను పారదర్శకంగా సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

జాబితాలపై స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు.ఎస్.ఐ.ఆర్. నిర్వహణలో ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ డేటాను 2025 ఎస్ ఐ ఆర్ డేటాతో పోల్చుకోవాలన్నారు.రెండు జాబితాలలో కామన్గా ఉన్న పేర్లు మినహాయించి, 2002 తర్వాత ఓటర్లుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి నిర్ధారించాలని,బూత్ స్థాయి అధికారులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా పూర్తిస్థాయి శిక్షణ అందించాలన్నారు.ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం సూచన మేరకు బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎస్.ఐ.ఆర్ విజయవంతంగా అమలైన ఉదాహరణలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, ఎన్నికల సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)



ఉన్న ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించిన కలెక్టర్గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏ ఏ దశలలో ఉన్నాయని ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి మేస్త్రీలకు ఎక్కువ రేట్లు ఇవ్వకుండా చూడాలని స్థానిక ఎంపిడిఓ, రాజా త్రివిక్రమ్ తహసీల్దార్ శ్రీనివాసరావు లకు కట్టడి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఇంటి నిర్మాణాలకు మేస్త్రీలకు ఎక్కువ రేటు ఇవ్వకూడదన్నారు. నిర్మాణ పనులు పూర్తి అయినంత వరకు బిల్లు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు జరిగినంతవరకు లబ్ధిదారుల అకౌంట్ లో డబ్బులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులు అందరూ త్వరగా ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకొని దసరా పండగ కి గృహప్రవేశం చేసుకోవాలి అని సూచించారు.అనంతరం భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారని, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు.సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని ఆదేశించారు. అనంతరం ఎంపిడిఓ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆప్షన్ కోసం ముందస్తుగానే అవసరమైన జాబితాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే ఎస్.ఐ.ఆర్ ను పకడ్బందీగా నిర్వహించేలా సన్నద్ధమై ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రావు ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సు ఢీకొని బాలుడు మృతి

పెద్దవూర సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలో పాఠశాల బస్సు ఢీకొని బాలుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం కర్నూలు జిల్లా, పెద్దకడబూరు మండలం, కంబాలదిన్నె గ్రామానికి చెందిన కుమ్మరి చంద్రశేఖర్ శ్రీ/న వెంకటేశ్వర్లు అను అతను తన గత ఆరు నెలల నుండి తన భార్య ఇద్దరు కుమారులతో కలిసి పెద్దవూర లోని రంగప్ప కాలనీలో నివాసం ఉంటూ కిరాణా వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. చంద్రశేఖర్ యొక్క పెద్ద కుమారుడు గౌతమ్ చక్రశాలి (7 ) అను అతను పెద్దవుర లోని శాంతినికేతన్ పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు. రోజు మాదిరిగానే గురువారం 18వ తేదీన ఉదయం 8:30 గంటల సమయంలో గౌతమ్ చక్రశాలి స్కూలుకు వెళ్ళుటకు గాను ఇంటి నుండి బయలుదేరి శాంతినికేతన్ స్కూల్ కు చెందిన వ్యానును ఎక్కుటకు గాను రోడ్డు దాటుతుండగా అదే సమయంలో శాంతినికేతన్ స్కూల్ వ్యాన్ నెంబర్



గిళీ05గీఠీ9311 గలదాన్ని నడుపుతున్న డ్రైవర్ భాషిపాక అశోక్ వ్యానును నిరక్ష్యంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ గౌతం చక్రశాలిని ఢీ కొట్టాడు. దీంతో గౌతమ్ చక్రశాలి రోడ్డుపై పడిపోగా బస్సు ముందు చక్రం అతనిపై ఎక్కినది. అతని ఛాతిపై, ఇతర చోట్ల తీవ్ర గాయాలవగా వెంటనే అతనిని నాగార్జునసాగర్ ప్రభుత్వాసుపత్రికి, అక్కడ నుంచి నల్గొండ నిమ్స్ ఆస్పత్రికి అనంతరం నార్కెట్ పల్లి కామినేని ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుచుండగా గురువారం మధ్యాహ్నం 1:45 గంటల సమయంలో గౌతమ్ చక్రశాలి చనిపోయారని తెలిపారు. సెప్టెంబర్ 19న మృతుడి తండ్రి కుమ్మరి చంద్రశేఖర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వ్యాన్ డ్రైవర్ అశోక్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### పట్టుబడ్డ వరుస దొంగతనాల నిందితులు



**హుజూర్‌నగర్ క్రైమ్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త** హుజూర్ నగర్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను హుజూర్ నగర్ పోలీసులు పట్టుకున్నారు.ఎస్ ఐ బండి మోహన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం ఎల్ బి నగర్ లో ఇరవై రోజుల క్రితం చోరీకి పాల్పడి,అదే రోజు గోపాలపురంలోని పేరూరి భాగ్యరాజు ఇంటి తాళాలు పగలగొట్టి బంగారం, వెండి దొంగిలించారు. దీనిపై బాధితుడు హుజూర్ నగర్ స్టేషన్ లో కంప్లైంట్ చేశాడు. సాంకేతిక పరిజ్ఞానం ను ఉపయోగిస్తూ దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులు కోదాడ శివారులో ఉన్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా హుజూర్‌నగర్ చోరీల డొంక కదిలింది. ఐదుగురు దుండగులు చోరీకి పాల్పడగా, ఏపిలోని ఏలూరి జిల్లా దొండపాడుకు చెందిన బులసార గంగా శివసాయి యుగంధర్ అలియాస్ సాయి, కాకినాడ జిల్లా ఇంద్రపాలెంకు చెందిన మూసినదా గౌరీ మల్లీశ్వరిలను పట్టుకుని వారి నుంచి ఒక కారును సీజ్ చేసారు. మిగిలిన ముగ్గురిని కూడా త్వరలో పట్టుకుంటామని ఎస్సై మోహన్ బాబు తెలిపారు.

## భరోసా సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్గొండ టౌన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

లైంగిక వేధింపులకు గురైన బాధిత బాలికలకు, మహిళలకు మహిళా భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్ ను సందర్శించి కార్యాలయంలోని రికార్డ్స్, సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, పోక్సో అత్యాచారాలకు గురైన మహిళల, పిల్లల రక్షణ పట్ల తీసుకుంటున్న చర్యలు, వైద్య, మానసిక కౌన్సిలింగ్ నిర్వహణ,అవగాహన కార్యక్రమాల నిర్వహణలపై పని తీరును పరిశీలించి లైంగిక దాడులకు, వేదింపులకు గురౌతున్న బాలల పట్ల, మహిళల పట్ల మానవతా దృక్పదం తో పని చేయాలనీ, వారికి సామాజిక అభద్రతభావం ఏర్పడకుండా ధైర్యం కల్పించాలనీ అన్నారు. ఎప్పటికప్పుడు న్యాయ సహాయం, వైద్యం, మానసిక ధైర్యం కల్పించాలి అని పోక్సో అత్యాచార కేసుల గురించి బాధితులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి పలు చూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వేదింపులు, అత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట న్యాయపరమైన, వైద్యం పరమైన సదుపాయాలు, సామాజిక భద్రత, నైతిక భద్రత, మానసిక ధైర్యం, అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ, బాధితులకు మనోధైర్యం కల్పించే విధంగా రాష్ట్ర పోలీసు వుమెన్ !! చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో జిల్లా భరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినదని జిల్లా ఎస్పీ అన్నారు.ఎవరైనా లైంగిక వేదింపులపై ధైర్యంగా పిర్యాధు చేయాలని కోరారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి,



ఎవరైనా వేదింపులు, లైంగిక దాడులకు పాల్పడితే జైలు శిక్షలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు. పిల్లలపై లైంగిక దాడులు పోక్సో చట్టం కేసుల్లో జీవితకాలం శిక్షలు పడుతున్నాయి అన్నారు. సాంకేతికత ఆధారాలతో నాణ్యమైన దర్యాప్తును చేస్తున్నాము, ఇప్పటి వరకూ జిల్లాలో పోక్సో అత్యాచార కేసులలో 19 కేసుల్లో 20 మంది నిందితులకు శిక్షలు విధించడం జరిగిందని లైంగిక వేధింపులకు గురైన బాధిత కుటుంబానికి ఆర్థిక పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కరుణాకర్, భరోసా సెంటర్ ఎస్సై అంజలి, షీటీమ్స్ ఎస్సై గౌస్, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ నళిని మరియు సిబ్బంది ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలికి తీవ్ర గాయాలు

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 19



మండలంలోని తొండలవాయి గ్రామ మెయిన్ రోడ్డు పై రోడ్డు దాటుతున్న వృద్దురాలు ను ళిగిది బస్సు ఢీకొని ఆ గ్రామానికి చెందిన ఎల్లమ్మ ( 65)కు తీవ్ర గాయా లయ్యాయి. రెండు కాళ్ళు విరిగి పోయాయి. స్థానికులు హుటు హుటిగా ఆమెను ఆసుపత్రి కి తరలించారు

## విద్యావాలంటీర్, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని బోయగుబ్బ, ఎలికట్టె ప్రాథమిక పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి పూర్వ ప్రాథమిక తరగతుల (ప్రీ ప్రైమరీ) ను ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతిచ్చిన నేపథ్యంలో ఒక్కో పాఠశాలలో ప్రీ ప్రైమరీ బోధనకు ఒక విద్యావాలంటీర్, సపర్యల కోసం ఒక ఆయాను తాత్కాలిక ప్రాతిపదికన పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ ప్రైమరీ టీచర్ పోస్టుకు కనీస అర్హత ఇంటర్ పాస్ కాగా, డి.ఎడ్ లేదా బి.ఎడ్ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందని, ఎంపికైన వారికి నెలకు రూ.8 వేల వేతనం ఇస్తామన్నారు. ఆయా పోస్టుకు 7వ తరగతి పాసై ఉండాలని, వారికి నెలకు రూ.6 వేల వేతనం ఇస్తామని చెప్పారు. ఈ రెండు పోస్టులకు గానూ వయస్సు 18 నుండి 44 ఏళ్ల మధ్య ఉండాలని పేర్కొన్నారు. ఆయా గ్రామాలకు చెందిన అభ్యర్థులకే తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఎంఈవో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను డీఈవోబ్లాగ్ స్పాట్ నల్గొండ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, లేదా మండల విద్యాధికారి కార్యాలయంలో పొందవచ్చన్నారు. పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను ఈ నెల 22వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు చిట్యాల ఎంఈవో కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

## మద్యానికి బానిసై.. అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :



మద్యానికి బానిసై, అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చిట్యాల మండలంలోని పెద్దకాపర్తిలో శుక్రవారం చోటు చేసుకుంది. చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపేట మండలానికి చెందిన పెద్దబోయిన రాజు (42)కు చిట్యాల మండలంలోని పెద్దకాపర్తికి చెందిన జయమ్మతో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. కాగా గత మూడు నెలల క్రితం భార్య స్వగ్రామమైన పెద్దకాపర్తిలో ఓఇంటిని అద్దెకు తీసుకుని భార్య, కుమారుడితో నివాసం ఉంటున్నారు. కొంతకాలంగా మద్యానికి బానిసైన రాజు ఏ పని చేయకపోవడంతో అవసరాల కోసం చేసిన అప్పులు పెరిగిపోవడంతో తీర్చలేక మానసికంగా దెబ్బతిని తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం తాను అద్దెకు ఉంటున్న ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II,**
**1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**
**OA. NO: 579/2025**

Between:
**M/s KOTAK MAHINDRA BANK.**
**REPRESENTED BY AUTHORISED OFFICER** **...APPLICANT**
AND
**M/S. ROYAL AUTOMOTIVES**
REP BY ITS PROPRIETOR **SRI CH NARENDER REDDY OTHERS**
**....DEFENDANTS**

To,
**DI) ROYAL AUTO MOTIVES,** Rep by its Proprietor Ch Narender Reddy Having its office at, Plot No: 31, Pakabanda Bazar, Khammam, Telangana, Pin: 507002
**D2) M/s Hemanth Automotives,**
Rep by its Proprietor, Sri Ch Narender Reddy, Having its Office At NTR, Shop No. 4 & 5, Kissan Complex, Pacs Sathupally, RTC bus stand, Vemsoor Road, Opp: TVS Showroom, Sathupally, Khammam, Telangana-507 303
**D3) Ch Narender Reddy,** S/o Ch Venkateswar Reddy, H,No. 3-15, Gudimalkauram, Village, Mellacheru Mandal, Nalgonda District, Telangana-508 246
**D4) Ch Venkateswar Reddy,** S/o Ch Bali Reddy H.No 6-97, Gudimalkauram,. Village, Mellacheru Mandal, Nalgonda District, Telangana-508 246
**D5) Smt Ch Bharathi,** D/o K Mallikarjuna Reddy, H.No. 6-97, Mittapalli Village, Tallada Mandal, Khammam District, Telangana 507167.

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

Please take the summons in the above O.A filed by the Applicant for recovery of **Rs.15,36,24,231.27 Ps** (Rs. Fifteen Crores, Thirty six Lakhs, Twenty Four Thousand, Two Hundred Thirty One and paise Twenty seven Only) as on 25-12-2024. against the Defendants. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu edition daily newspaper having circulation in Khammam and Nalgonda and posted the Matter on **28.10.2025.**
In accordance with sub- section (4) of section 19 of the Act, you the defendants are directed as under;
1) To show cause within Thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial No III A of the original application;
3) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
4) You shall not transfer by way of sale, lease or otherwise except in the ordinary course of his business and properties specified or disclosed under serial number III A of the original application without the prior approval of the Tribunal;
5) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **28.10.2025 at 10.30 a.m** at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should Not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the **17th day of September, 2025.**

**Sd/- REGISTRAR**
**Debts Recovery Tribunal - II**
1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001.



**LOST SSC MARKS MEMO**

I, M. Srinivasa Reddy, father of M. Niharika Reddy, Resident of Priya Nagar Colony, Q. NO-B-78, Ramapuram, Mellacheruvu (Mandal), hereby declare that my daughter has lost her SSC marks memo (Class 10) bearing Roll NO 1327119766 issued by Board of Secondary Education, AP, India, while travelling from Hyderabad to Kodad on 15-09-2025. It has not been traced despite searches. If anyone finds it, please contact me at phone No. 8008556503.

# మండలంలో పంటల పరిశీలన



నడిగూడెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త: మండలం పరిధిలో ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ వ్యవసాయ శాఖ వారు జూన్ మొదటి వారంలో కెఎన్ఎమ్1638 వరి రకము పెసర పెసర ఎం జి జి 385 అనే రకాన్ని మూడు నాలుగు కేజీల చొప్పున ప్రతి గ్రామానికి ఇవ్వడం జరిగింది. ఆయా రకాల పంట పరిశీలన నిమిత్తము ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఏ రామకృష్ణ బాబు అలాగే వ్యవసాయ మండల ఇన్చార్జి అధికారి పిచ్చయ్య ఏ ఈ ఓ గాయత్రి, ఉపేందర్ ,రేణుక క్లస్టర్ లోని నాలుగైదు గ్రామాలూ సందర్శించి పంట స్థితిగతులను గమనించారు.ప్రస్తుతానికి పంట దాదాపుగా 50 నుంచి 65 రోజుల వరకు ఉంది. సందర్శించిన అన్ని పొలాలు కూడా చక్కగా ఉన్నాయి. ప్రస్తుతానికి ఎటువంటి పురుగులు తెగులు ఆశించలేదు. సాధారణంగా నడిగూడెం ప్రాంతం అంతా కూడా చింటూ రకాలు వివిధ కంపెనీలు నుంచి చింటు రకాలలో పండించడం జరుగుతుంది అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట పొలాల్లో ఎటువంటి పురుగు తెగుళ్ల పెద్దగా ఆశించడం గమనించలేదు.ముఖ్యంగా తాము ఇచ్చిన ఈ రకానికి ఎటువంటి సుడిదోమ గాని, కాండం తొలుచు పురుగు, గాని ఎక్కడ పెద్దగా ఉధృతి గమనించడం గమనించలేదు. అలాగే తాము ఇచ్చిన రకము బ్లాస్ట్ తెగులుకు తట్టుకొని నిలబడగలుగుతుంది. గత కొన్ని వారాలుగా వరుస వర్షాలు దరిమిలా పంట ను నష్టపరిచే స్థాయిలలో పురుగులు తెగులు ఆశించలేదు అన్నారు.అయితే రాబోయే వాతావరణ పరిస్థితుల్లో సుడిదోమ, అగ్గి తెగులు, ఆకు నల్లి, భోగి పురుగు లాంటివి ఆశించే అవకాశం ఉన్నందున రైతు సోదరులు దానికి అనుగుణంగా పంటలో ఆశించే పురుగు స్థాయిని బట్టి సంబంధిత వ్యవసాయ అధికారి సూచనలు మేరకు కావలసినటువంటి జాగ్రత్తలు తీసుకొని మంచి దిగుబడి సాధించవచ్చు అన్నారు. అలాగే ఈ వరి రకాన్ని ఏ గ్రామంలో ఇచ్చామో ఆ క్లస్టర్ పరిధిలో ఒక క్షేత్ర దినోత్సవాన్ని, పంట కోత ముందే నిర్వహించి అందరి రైతులకు ఈ వరి రకం ప్రాముఖ్యత గురించి అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎట్లాస్కానిపేట, రామాపురం, రత్నవరం, చాకిరాల గ్రామాల్లో ఉన్న పంటను పరిశీలించారు. రైతులు బూత్ కోరివెంకట్ రెడ్డి , దేవ బత్తిని ప్రవీణ్, మారిశెట్టి నరసింహారావు, స్వామి బాబు రైతులు పాల్గొన్నారు.




## బాలిక చైతన్యంపై అవగాహన



నడిగూడెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల లో ప్రిన్సిపాల్ సిహెచ్. వాణి ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సూర్యాపేట జిల్లా కలెక్టర్ బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం లో భాగంగా సూర్యాపేట జిల్లాలో బాలికల విద్య మానసిక స్థితి ఆరోగ్యం పోషణ దృష్టిలో పెట్టుకొని బాలిక చైతన్యం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ బాలికలు సమస్య వచ్చినపుడు కుంగిపోకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సవాళ్ళను అధిగమిద్దాం సాహసంతో జీవించుదాం అనే నినాదంతో లెట్ హర్ లేర్న్ లెట్ హర్ షైన్ అనే థీమ్ తో బాలిక చైతన్యం అనే ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రారంభించడం మంచి పరిణామం అన్నారు. అదే విధంగా బాలికలు సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు .సోషల్ మీడియా లో వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ లలో ఫోటోలు అప్లోడ్ చేయడం తో గుర్తు తెలియని వ్యక్తులు ఫోటోలని మార్ఫింగ్ చేసి ఇబ్బందులకి గురిచేస్తారని అన్నారు. అదేవిధంగా బేటీ బచావో బేటీ పడావో పథకం పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ మహిళా సాధికారత కేంద్రం ఎమ్టీఎస్ భవ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు పెంచనున్న అవార్డులు



నడిగూడెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త: ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి బాధ్యత మరింత పెరుగుతుందని, చిత్తశుద్ధితో, అంకుటిత దీక్షతో విధులను నిర్వహించిన వారికి మాత్రమే ఈ అవార్డులు లభిస్తాయని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏ పూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని విలువలను పెంపొందించడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలన్నారు. విద్యార్థులు వివిధ రంగాలలో రాణించేందుకు వారిని ఉన్నత స్థాయికి చేర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎప్పటికీ మరువలేరన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నేర్చుకున్న విజ్ఞానాన్ని విద్యార్థు లకు పంచి వారి పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. తాను కూడా ఉపాధ్యాయుడుగా కావాలని అనుకున్నప్పటికీ అవకాశంకలగలేదని ప్రజాప్రతి నిధిగా భగవంతుడు అవకాశం కల్పించాడని అన్నారు. చైర్మన్ తిరుపత మ్మ పాడిన పాట అందరిని ఆకట్టుకుంది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలైన కృష్ణవేణి, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు పద్మావతి, సుధాకర్, చైతన్య, అక్షపతి, అహల్య దేవి, ప్రమీల, వెంకటేశ్వర్లు, ఎం పద్మావతి, శ్రీనివాస్, చంద్రకళ, నాగమణి, జ్యోతి, బి నాగమణి, పర్వతాలు, అనిత, మీర్జా షాకీర్ అలీ బేగ్, ఇమాన్ బేగం లను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు కూడా వృత్తిపరంగా తమ అనుభవాలను తెలియజేశారు. ఉత్తమ అవార్డులు తమ బాధ్యతను పెంచాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంఈఓ ఉపేం దర్ రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పద్మావతి, రామారావు, గోవర్ధన్, గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని కోల్పోవడం సర్వస్వాన్ని కోల్పోవడమే

చిలుకూరు సెప్టెంబర్ 19 ప్రభాతవా



మండలంలోని కొండాపురం గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కదారు లింగయ్య మాతృమూర్తి కదారు నారమ్మ అకాలంగా మృతి చెందగా శుక్రవారం జరిగిన దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కదారు నారమ్మ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కన్నతల్లి లోటు తీర్చలేనిదని తల్లిని కోల్పోవడం అంటే సర్వస్వాన్ని కోల్పోవడమే అని పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి నాయకులు తాళ్లూరి శ్రీనివాస్ వేనెపల్లి ఉపేందర్ పళ్ళ రంగయ్య గుంజ వెంకన్న హరిబాబు రమేష్ సుంకర అబీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నైపుణ్య, సృజనాత్మక సామర్థ్యాలు పెరగాలి




. కోదాడ ,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త : వినూత్న రీతిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో విద్యార్థి ఇంటర్వ్యూ చేయడం అభినందనీయమని, ప్రత్యేక శిక్షణ తో విద్యార్థులలో నైపుణ్య, సృజనాత్మక సామర్థ్యాలు పెరిగేందుకు కృషి చేస్తున్నట్లు మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ తెలిపారు. శుక్రవారం స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ . హస్మత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ ని వినూత్న పద్ధతిలో ఇంటర్వ్యూ చేయడం జరిగింది.విద్యార్థిని ముందుగా తయారు చేసుకున్న ప్రశ్నావళితో ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ ని వారి బాల్యం, విద్యాభ్యాసం ,ఉద్యోగం, అనుభవాల గురించి, విద్యాధికారిగా విద్యావ్యవస్థ పట్ల అభిప్రాయాలను ఇంటర్వ్యూ పద్ధతిలో ముఖాముఖిగా జరపడం మిగతా విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాల చదువుతోపాటు జీవన నైపుణ్యాలు, జీవనోపాధికి అవసరమైన రంగాలలో సామర్థ్యాలు సాధించటం అవసరం అని, ఈ విధంగా శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ఇంటర్వ్యూ చేసిన విద్యార్థిని ఎండి .సలీం షరీఫ్ అభినందించారు. పాఠశాల తెలుగు శాఖ విభాగం ఉపాధ్యాయులు ఎం. వీర బ్రహ్మచారి ఎం. చిన్నప్ప యం. జానకిరాములు , విద్యార్థులు కార్యక్రమం నిర్వహణలో పాల్గొన్నారు.

## యూరియా కొరతను నివారించాలి

మునగాల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి కంటే ముందే జిల్లాలో రైతులు సాగు చేస్తున్న సాగు విస్తీర్ణం పై అంచనా వేసి సకాలంలో రైతులకు యూరియాఅందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు,ఎమ్మెల్యేలు రైతులకు సరిపడా యూరియా ను సర్పరా చేయడంలో ఎందుకు నిర్ల క్ష్యం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.జిల్లా అధికార యంత్రాంగం సైతం రైతులకు సరిపడా యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షించి సమస్యను పరిష్కరించడం లో విఫలమయ్యాయి అన్నారు .యూరియాను వారం రోజుల్లో రాష్ట్రానికి పంపిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లుగా రాష్ట్రమంత్రులు చెబుతున్నారని, పంటకు అనువైన సమయంలో మందులు వేయకుండా సమయం దాటాక నెల 15 రోజులకుయూరియా వస్తే రైతులకుఏమిఉపయోగం ఉంటుందని అన్నారు. అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికీ రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చుట్టూ యూరియా కోసం రోజులతరబడితిరుగుతున్నారని, సమయానికి యూరియాను అందించకపోవడం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం సంతాపం

నడిగూడెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త: మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన ఫ్యామిలీ పెన్షనర్ తోళ్ల పుష్పమ్మ మృతి చెందడంతో శుక్రవారం విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సంతాపం ప్రకటించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్ ఆర్గనైజింగ్ కార్యదర్శి డి అంజయ్య రిటైర్డ్ విఆర్ఓ వెంకటేశ్వర్లు సంతాపం తెలిపారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతి బాధాకరం అన్నారు.

## సీసీ కెమెరాలు బహుకరణ

నడిగూడెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త: మండలంలోని తెల్లబెల్లి ఉన్నత పాఠశాలకు ఖమ్మం జిల్లాకు చెందిన సాఫ్ట్వేర్ అధినేత బత్తిని రాకేష్ దాతృత్వంలో బాలానగర్ డిసిపి కొల్లు సురేష్ కుమార్ సౌజన్యంతో ఎనిమిది సీసీ కెమెరాలను విరాళంగా బహుకరించారు. దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొల్లు నాగలక్ష్మి కృ, సాఫ్ట్వేర్ అధినేత సతీష్, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, పాల్గొన్నారు.

## ఉమా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

కామేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త: కామేపల్లికి చెందిన ఉమా కుటుంబానికి శుక్రవారం పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు. తోటి పూర్వ విద్యార్థిని ఉమా ఇటీవలఅనారోగ్యంతో మృతి చెందడంతో ఆమెతో పాటు కలిసి చదువుకున్న పూర్వ విద్యా ర్థులు దాతృత్వం చాటుకున్నారు. రు.క్లాస్ మేట్స్ రూ.14 వేలు ఆర్థిక సహా యంగా ఆమె కుమారునికి అందజేశా రు. 2006 ఎస్ ఎస్ సి బ్యాచ్ అందరికి ఆదర్శంగా నిలవాలని కోరారు.

# సాగర్ భద్రత ను ఎస్ పి ఎఫ్ కు అప్పగించాలని కె ఆర్ ఎం బి చైర్మన్ కు వినతి

నాగార్జున సాగర్, ప్రభాతవార్త సెప్టెంబర్, 19 :

నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రతను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కు అప్పజెప్పాలని కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు చైర్మన్ బిపి పాండే కు నందికొండ మున్సిపాలిటీ మాజీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి వినతి పత్రం సమర్పించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన కె ఆర్ ఎం బి చైర్మన్ బి పి పాండే, కె ఆర్ ఎం బి సభ్యులు కేకే జాన్గిడ్ లకు శుక్రవారం విజయ విహార్ వసతి గృహంలో కలిసి వినతి పత్రం అందజేశారు. మాజీ



ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ ఎస్ పి ఎఫ్ బలగాలుతో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పటిష్టమైన భద్రతను కల్పించారని సుమారు ఒక సంవత్సరం నుండి కేంద్ర సాయుధ బలగాలు భద్రత కల్పించుట పై చైర్మన్ ను కలిసి తక్షణమే విశాఖపట్నం బెటాలియన్ సి ఆర్ పి ఎఫ్ బలగాలను ఉపసంహరించాలని, తెలంగాణ ఎస్ పి ఎఫ్ బలగాలకు డ్యాం భద్రత అప్పజెప్పాలని కోరారు. ఈ సందర్భంగా రమేష్ జి చైర్మన్ పాండే కాళ్ళు మొక్కి ప్రాధేయపడ్డారు. దీనిపై కె ఆర్ ఎం బి చైర్మన్ సానుకూలంగా స్పందించి పూర్తి వివారణ చేసి నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కే ఆర్ ఎం బి సభ్యులు కేకే జాన్గిడ్, కె ఆర్ ఎం బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు సాగర్ డ్యాం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారాం, ఏ ఈ కృష్ణయ్య పాల్గొన్నారు.

నాగార్జున సాగర్ వార్త

# ముగిసిన నియోజకవర్గ స్థాయి బాల బాలికల క్రీడా పోటీలు



ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 19 :

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఎస్జిఎఫ్ అండర్ 14, అండర్ 17 బాల బాలికల నియోజకవర్గస్థాయి కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి.ఈ క్రీడలకి ముఖ్య అతిధిగా పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శాగం పెద్దిరెడ్డి,దేవస్థాన కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూక్రీడలలో గెలుపోటములు సహజమని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం క్రీడాకారులలో పెంపొందుతుందన్నారు. అనంతరం ఆయా క్రీడా పోటీలలో గెలుపొందిన జట్లకు అతిథులు బహుమతులు ప్రధానం చేశారు.ఆయా క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సెలక్షన్ కమిటీ జిల్లా స్థాయికి ఎంపిక చేసే అవకాశం ఉంది.నియోజకవర్గస్థాయి కబడ్డీ,వాలీబాల్,ఖోఖో క్రీడ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కే.శ్రీనివాస్, పిడి సత్యనారాయణ, వెంకటరమణారెడ్డి, జ్వాల నరసింహారావు,ఆయా మండలాల పీటీలు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# ఉత్సాహభరితంగా వాలీబాల్ పోటీలు



మేళ్లచెర్వు, సెప్టెంబరు 19, ప్రభాతవా

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం హుజూర్నగర్ నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను తహశీల్దార్ నూకల రాజేందర్రెడ్డి ప్రారంభించారు. ఉత్సాహభరితంగా ఆటలపోటీలు కొనసాగాయి. మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి ఎస్.ఐ. పరమేశ్, గంధం రంగారావు, రవి, ఉపేంద్రరావు, 7 మండలాల నుండి 350 మంది బాలబాలికలు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన నారాయణపురం విద్యార్థి

తల్లాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి నరసింహారెడ్డి – విజయలక్ష్మి దంపతుల కుమారుడు జైపాల్‌రెడ్డి జిల్లా స్థాయిలో షూటింగ్, రన్నింగ్ పోటీల్లో ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ సాధించాడు. జైపాల్‌రెడ్డి వైరాలోని న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా షూటింగ్, రన్నింగ్‌లో మంచి ప్రతిభ కనబరుస్తూ అంచలంచెలుగా ఎదిగాడు. మణుగూరులో జరిగిన ఎన్‌సిసి జిల్లా స్థాయిలో షూటింగ్, రన్నింగ్‌లో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా విద్యార్థికి గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# సృజనాత్మకత వెలికి తీసేందుకు డ్రాయింగ్ పోటీలు దోహదం : ప్రభుత్వ విప్ బీర్ల



యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 19 ప్రభాతవా

సృజనాత్మకతను వెలికి తీసేందుకు డ్రాయింగ్ పోటీలు ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం భారత సాంస్కృతిక, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ సాలార్ జంగ్ మ్యూజియం వారు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీలను యాదగిరిగుట్ట ఎస్. ఎల్.ఎన్.ఎస్. ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. వికసిత్ భారత్ డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లు ఆయన అందించి, ఆశీర్వదించారు.ఖిఖివికసిత్ భారత్ కే రంగ్,కళా కే సంగ్ ఖిఖి అనే అంశం పైన జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 140 మంది విద్యార్థులు పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు కావలసిన డ్రాయింగ్ షీట్లు,రంగులు నిర్వాహకులు అందించి,భోజన వసతి కల్పించారు.మొదటి బహుమతి రు.10000ఏ. కీర్తి, రెండవ బహుమతి రు.5000కె. అశోక్, మూడవ బహుమతి: రు.2500అజిత్,ప్రోత్సాహక బహుమతులు:ఒక్కొక్కరికి రు.1000/లు.వి.లాస్య, పి.లాస్య, ఏ. భవ్యశ్రీ,లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట తహసీల్దార్ డి.గణేష్ ,మండల విద్యాధికారి కె.శరత్ యామిని,సి.ఎం. ఓ.పెసరు లింగారెడ్డి, సాలార్ జంగ్ మ్యూజియం క్యూరేటర్లు ఆర్.బి.నాయక్, జి.కుసుమ్,రమణ కుమారి,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహా సిమెంట్ కు జాతీయ స్థాయి అవార్డు



మేళ్లచెర్వు సెప్టెంబరు 19ప్రభాతవా

స్థానిక మైహోం ఇండస్ట్రీస్ మహాసిమెంటు పరిశ్రమకు శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన భారత ప్రభుత్వ అనుబంధ సంస్థ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మినరల్ ఇండస్ట్రీ వారు నిర్వహించిన జాతీయ స్థాయి సమావేశ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు సామాజిక బాధ్యత కార్మికుల భద్రత, విద్య, వైద్యం వలు అంశాలలో జాతీయ స్థాయి ఉత్తమ అవార్డును మహా సిమెంటు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ప్రతినిధులు, అధికారులు, శాంతినష్, కతవిమజదర్, ప్రమోద్ యాజి సురేష్, నరేష్ పాల్గొన్నారు.పరిశ్రమలో ఉద్యోగులను, కార్మికులను యూనిట్ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు అభినందించారు. అందరికి స్వీట్లు అందజేశారు.

# యూరియా కష్టాలు?

## క్యూలో ఉంటే రెండు యూరియా బస్తాలు!



నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్19

నిడమనూరులో పిఏసిఎస్ వద్ద రైతులు బారులు కట్టి నిలబడ్డారు. సాగు పనులు ఊపు అందుకున్న వేళ అన్నదాతలకు ఎరువు కష్టాలు తప్పడం లేదు. మండలంలోని సరిపడా యూరియా నిలువలు లేక ఆయకట్టు రైతాంగం కష్టాలు పడుతున్నారు. గురువారం రైతులు వీడియో కోసమే ధర్నా నిర్వహించిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఉదయం మండలంలోని నిడమనూరు వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి20 మెట్రిక్ టన్నుల(444) బస్తాలు యూరియా వచ్చిందని సమాచారం తెలుసుకున్న వివిధ గ్రామాల రైతులు శుక్రవారం ఉదయం నుంచి పిఏసిఎస్ వద్ద యూరియా కోసం ఎగబడ్డారు. ఎక్కువమంది రైతులు రావడంతో, పోలీస్ సిబ్బంది హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన అక్కడే ఉండి క్యూలో రైతులను వరుస క్రమంలో నిలబెట్టి ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున యూరియా బస్తాలు ఇప్పించారు.

# పీఎం ఆవాస్ యోజన లో నమోదు చేసుకోండి

త్రిపురారం. ప్రభాతవార్త:



దారిద్ర్య రేఖకు దిగువ నుండి సొంత ఇల్లు లేని వారు కేంద్ర ప్రభుత్వ సౌజన్యతో అందిస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో లబ్ధి పొందేందుకు ఈ నెలాఖరులోగా సంబంధిత పంచాయతీ కార్యదర్శుల వద్ద నమోదు చేసుకోవాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. శుక్రవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన సౌజన్యంతో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలందరూ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా తమ పేర్లన్నీ నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సొంత ఇల్లు మంజూరు చేసేందుకు రాబోయే 5 ఏళ్లలో వివిధ దశల్లో ఇల్లు మంజూరు కొరకు ఈ నమోదులు ఉపకరిస్తాయన్నారు.

# 21న 35వ సబ్ జూనియర్ జిల్లా జట్ల ఎంపిక

హాలియా ప్రభాతవార్త సెప్టెంబర్

1935వ సబ్ జూనియర్ జిల్లా బాల,బాలికల జట్ల ఎంపికను ఈనెల 21 న ఆదివారం దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు భూలోకరావు కార్యదర్శి కర్తయ్య లు తెలిపారు. బాల, బాలికలు 55 కేజీల లోపు బరువు 16 సంవత్సరాల వయసులోపు వారు మాత్రమే ఎంపికలో పాల్గొనాలని తెలిపారు. ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు పదవ తరగతి ఒరిజినల్ మేమో ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని కోరారు. క్రీడాకారులు సకాలంలో చేరుకోవాలని తెలిపారు.

# బిజేపి ఆధ్వర్యంలో స్వచ్ఛ్ భారత్

తల్లాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా తల్లాడ బీజేపీ మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో శుక్రవారం తల్లాడలోని పలు ప్రాంతాల్లో స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి పిలుపు మేరకు ప్రతి ఒక్కరు స్వచ్ఛ్ భారత్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల రమేష్, చల్లా నరేష్, గొల్లమందల నరేష్, యద్దనపూడి శ్రీనివాసరావు, సంగీతం సాయిచంద్, చౌడ నాగేశ్వరరావు, కటిక నరసింహారావు, చల్లా రాము, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్ చేనేత కార్మికురాలి ఆకలిచావు...

**ఆవేధనలో చేనేత కార్మిక సంఘాలు**
**ఎన్నాళ్లు ఈ చేనేత కార్మికుల ఆకలి చావులు...**
**మా బ్రతుకులు మారవా.**
**..మమ్ముల పట్టిన దరిద్రం వీడదా...**
**నాయకుల హామీలు ఎటుపోయాయి...?**
**ఎందుకు చేనేత కార్మికులు**
**ఆకలితో చనిపోతున్నారు...**
**తినడానికి అన్నం లేదు.**
**..నేసిన బట్ట కొనేవాళ్లు లేరు....**
**అప్పుల భారమేతోడై చివరికి ఉరితాడు..!**





*గట్టుప్పల్,19సెప్టెంబర్,(ప్రభాతవార్త):*
గట్టుప్పల్ గ్రామానికి చెందిన చేనేత కార్మికురాలు అప్పం యాద్మ ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారంతో మానసికంగా కుంగిపోవడంతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా విషాదాన్ని రేకెత్తించింది.పనిలేక,నేసిన వస్త్రాలు కొనుగోలు కాని పరిస్థితి.తినడానికి తిండి,కట్టడానికి బట్టలేని పరిస్థితుల్లో యాదమ్మ జీవితం దరిద్రంతో కొట్టు మిట్టాడుతూనే చివరికి ఉరివేసుకుని ప్రాణాలు విడిచారు.ఎన్నికల ముందు చేనేత కార్మికు లకు ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో కార్మికులు తీవ్ర నిరాశలో ఉన్నారని గ్రామస్తులు వాపోతున్నారు."ప్రతి చేనేత కార్మికుని కుటుంబానికి సంవత్సరానికి రూ.20వేలు,రెండో వ్యక్తికి రూ.6వేలు సాయం ఇస్తాం" అని ఇచ్చిన భరోసా కేవలం మాటల్లోనే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు." మీరు తెల్లబట్టలు వేసుకొని రాజకీయాల్లోకి ప్రవేశిస్తారు.కానీ ఆ తెల్లబట్టలు నేసిన మమ్మల్ని మాత్రం మరచిపోతారా...అని స్థానికులు పాలకులను నిలదీస్తున్నారు.వ్యవసాయం తరు వాత అతిపెద్ద ఉపాధిరంగం చేనేత అని చెప్పుకుంటూనే దానికి కేటాయింపులు, సహాయాలు తగినంతగా లేవని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. చేనేత కార్మిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ ఇలాంటి ఆకలి చావులు ఇక జరగకూడదని,అప్పం యాదమ్మ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలన్నారు.చేనేత కార్మికులకోసం ప్రత్యేక భరోసా పథకాలు అమలు చేయాలన్నారు. పాలకులు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. యాదమ్మ పార్థివదేహానికి చేనేత రాష్ట్ర నాయకుడు గంజి మురళి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చేనేత నాయకులు,మండల ప్రజలు,తదితరులు ఉన్నారు.




## నియోజకవర్గస్థాయి ఎస్‌జిఎఫ్ఐ క్రీడలు ప్రారంభం



*చండూరు,19సెప్టెంబర్,(ప్రభాతవార్త):*
చండూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి ఎస్జీఎఫ్ఐ క్రీడలను శుక్రవారం మండల విద్యాధికారి ఊట్కూరి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు.చండూరు, మునుగోడు,మర్రిగూడ,నాంపల్లి,గట్టుప్పల్ మండలాలకు చెందిన ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు జూనియర్,సీనియర్ విభాగాలలో కబడ్డీ,ఖోఖో ,వాలీబాల్ క్రీడలు ఆడారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్,మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఏ.కోటేశ్వర్‌రెడ్డి,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి



*చండూరు,19సెప్టెంబర్,(ప్రభాతవార్త):*
సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యసిబ్బంది అప్రత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం ఆయన డిప్యూటీ డిఎంహెచ్ఓతో కలిసి చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పిహెచ్‌సిలో స్వాస్థ్‌నారీ-స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన హెల్త్ క్యాంపును సందర్శించారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ మహిళలకు అవసరమైన వైద్యసేవలు అందించడంతోపాటు దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి తగు వైద్యం అందించాలన్నారు.వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్,హైరిస్క్ గర్భిణీ స్త్రీల రిజిస్టర్,బాలింతలు,చిన్నారులకు వేసే వ్యాక్సిన్ నిలువలు, కుక్క,పాముకాటు మందుల రిజిస్టర్లను పరిశీలించారు.ల్యాబ్‌లో వివిధ రక్త పరీక్ష రికార్డులను పరిశీలించారు.రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రత్తంగా ఉండాలని,విధినిర్వహణలో నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆయన వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మాస రాజు,సంధ్య,బ్లెస్సీ,వైద్య సిబ్బంది ఉన్నారు.

## చేనేత కార్మికురాలు ఆత్మహత్య

*గట్టుప్పల్,19సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలో అప్పుల భారాన్ని భరించలేక ఒక చేనేత ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. గట్టుప్పల్‌కు చెందిన అప్పం యాద మ్మ(58) భర్త అంజయ్య. వీరికి ముగ్గురు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తెతో పాటు ఇద్దరు కుమారులకు వివాహం కాగా,రెండో కుమారుడికి వివాహం జరుగలేదు. గత కొంతకాలంగా యాదమ్మ అప్పుల సమస్యతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ మానసికంగా కుంగిపోయింది.ఈ క్రమంలో గురువారం రాత్రి ఇంట్లోని బాత్రూంలో స్టీల్ రాడ్‌కు చీరతో ఉరివేసుకొని ప్రాణాలు తీసుకుంది.విషయం తెలిసిన వెంటనే గట్టుప్పల్ ఎస్ఐ ఎం.సంజీవరెడ్డి సంఘటన స్థలానికి సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. అప్పుల భారం భరించలేక యాదమ్మ ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రోడ్డు పనులను,డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలి



*చండూరు ,9సెప్టెంబర్,(ప్రభాతవార్త):*
రోడ్డు వెడల్పులోభాగంగా చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌరస్తావద్ద కూల్చిన భవనాల శిథిలాలు షాపులకు అడ్డంగా ఉన్నాయని,రోడ్డుపక్కన డ్రైనేజీని ధ్వంసం చేయడంవల్ల మురుగునీరు నాలాలోకి పోకుండా రోడ్డుపైన చేరి రహదారికి ఇబ్బందికరంగా మారిందని వ్యాపారస్తులు అన్నారు.షాపులకు అడ్డంగా ఉన్న భవనాల శిథిలాలను తొలగించాలని,డ్రైనేజీ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు,వ్యాపారస్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని శుక్రవారం మున్సిపల్ వ్యాపారులు కమీషనర్ ఎల్.మల్లేశంకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నరికొండ రమేష్,మంచుకొండ నర్సింహ,నాగబండి శేఖర్,పిశాటి సత్తిరెడ్డి,కాటం యాదయ్య,శ్రీరాముల చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సన్మానం



*చండూరు రూరల్,9సెప్టెంబర్,(ప్రభాతవార్త):*
చండూరు మండలంలోగల పుల్లెంల ప్రాథమిక పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా పని చేస్తున్న నారబోయిన బక్కయ్య ఉద్యోగవిరమణ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి ఉట్కూరు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని అన్నారు.ప్రతి ఉద్యోగి పనిచేసే చోట మంచి గుర్తింపు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో పుల్లెంల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సరస్వతి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐమావతి,గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభువర్ధన్‌రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు,ఎమ్మార్సి సిబ్బంది,విద్యార్థులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



*చండూరు,19సెప్టెంబర్,(ప్రభాతవార్త):*
శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ చక్రసహిత ప్రతిష్ఠితమైన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 22వ తేదీ సోమవారంనుండి అక్టోబర్ 2వరకు నిర్వహించనున్నారు.ఉత్సవాల ఆహ్వాన పత్రికను శుక్రవారం చండూరు మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు.

## విత్తనోత్పత్తి క్షేత్రాల పరిశీలన



*గట్టుప్పల్,19సెప్టెంబర్,(ప్రభాతవార్త):*
గట్టుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న విత్తనోత్పత్తి క్షేత్రాలను వ్యవసాయ బయో టెక్నాలజీ విభాగ శాస్త్రవేత్త జె.రాజేందర్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన వత్తి పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడుతూ విత్తనోత్పత్తి పద్ధతులు,నాణ్యత, నియంత్రణ,దిగుబడి పెంపుపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మైల రేవతి,ఏఈవోలు రాకేష్,కార్తీక్‌తోపాటు పలువురు మండల రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుని మృతి

*యాదగిరిగుట్ట సెప్టెంబర్ 19 ప్రభాతవా*
యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో శుక్ర వారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు. మాసాయిపేట గ్రామానికి



చెందిన గిరెడ్డి హనుమంత రెడ్డి (65) సైకిల్ పై వెళ్తుండగా అదే సమయంలో రోడ్డుపై వెళ్తున్న కారు ఢీ కొట్టింది. హనుమంత రెడ్డి ఈ సందర్భంగా మృతి చెందాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్తూ చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామశివారులోని ఓ హోటల్ వద్ద శుక్రవారం కాసేపు ఆగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ తో పాటు పలువురు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిట్యాల, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, బత్తుల ఊషయ్య గౌడ్, డీసీసీ కార్యదర్శి కందిమల్ల శిశుపాల్ రెడ్డి, చిట్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి నాయకులు దుబ్బాక యాదగిరి రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి, పరమేష్, నీలకంఠం లింగస్వామి, బోయపల్లి వెంకన్న గౌడ్, నాగంపల్లి కిషోర్, నరేందర్ రెడ్డి, ఇబ్రహీం, శివ అభయాన్ ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ టీం

**కట్టంగూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త,**



మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన రాపర్తి నాగలక్ష్మి ౹ గత 10 రోజుల క్రితం మేకలు మేపుకుంటూ నీడ కోసం ట్రాక్టర్ కింద పడుకోగా ట్రాక్టర్ మీదుగా వెళ్లి ప్రమాదం జరిగింది. తనకి ముగ్గురు చిన్న పిల్లలు. ఆమెకు ట్రాక్టర్ మీదుగా వెళ్లడంతో అన్ని అవయవాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. ప్రస్తుతం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. వైద్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని నకిరేకల్ పట్టణానికి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు శుక్రవారం సాయంత్రం వారి ఇంటికి వెళ్లి చికిత్సకు సతీష్ వాళ్ళ అమ్మ పద్మ కి రూ.25,200 సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మేము కొందరం ఒక వాట్సప్ గ్రూప్ గా ఏర్పడి ప్రతి నెల 200 రూ అందరం జమ చేస్తూ వచ్చిన డబ్బులతో గత 6 సంవత్సరాలు గా ఇలా ఆపదలో ఉన్న వారికి సాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, గుండు విక్రమ్, అనిల్, హరిప్రసాద్, ఉపేందర్, గోపగోని పరమేష్, మారయ్య, సైదులు, మధు, అంతయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఆ కుటుంబం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపింది.

## సీనియర్ నాయకుడిని పరామర్శించిన మల్లికార్జున్ రెడ్డి

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 19** నార్కట్పల్లి పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స చేయించుకొని ఆసుపత్రి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి శుక్రవారం నల్గొండ పట్టణంలోని లీలావతి హాస్పిటల్ లో ఆయనను కలుసుకొని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ తదితర నాయకులు ఉన్నారు.



## దశలవారీగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

మున్సిపాలిటీలో దశలవారీగా అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపడతామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో నూతనంగా మంజూరైన 100 కేవీఏ ట్రాన్స్ఫార్మర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీలా నిర్మాణ పనులను చేపడతామని అన్నారు.పట్టణ కేంద్రంలోని



బతుకమ్మ కుంటను పునర్నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, నర్రా మోహన్ రెడ్డి, షేపురి యాదయ్య, వనమా వెంకటేశ్వరు, మాజీ కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, సిలివేరు మోనిక శేఖర్, కోనేటి కృష్ణ, మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, ట్రాన్స్కో ఏడీఈ బాల్య నాయక్, ఏఈ రవీందర్ రెడ్డి, నాయకులు కొసనం అశోక్, ఏర్పుల పరమేష్, ఇమ్మడి వెంకన్న, తదితరులు ఉన్నారు.

## ఫిజియోథెరపీ విద్యలో ప్రతిభ కనబరిచిన అన్నా చెల్లెలు

**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 19**



నల్గొండ జిల్లా పట్టణంలోని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు మాదిగ, కుమారుడు కూతురు మాచర్ల జగ్జీవన్ రామ్ , మీరా కుమారి ఫిజియోథెరపీ ఉన్నత విద్యలో విజయం సాధించినందు ఈరోజు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారికిశాలువాతో అభినందించి సత్కరించారు. మంచి ఫిజియోథెరపీ డాక్టర్లుగా రాణించాలని ఆశీర్వదించారు. మున్సిపల్ చైర్ పర్సన్ చౌదరి రజిత శ్రీనివాస్, పాస్ చైర్మన్ బీరవోలు వెంకటేశ్వరరావు, మార్కెట్ చైర్మన్ గుప్తా మంజుల మధు రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, పొన్నాల రాఘవరెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముగిసిన నియోజకవర్గ స్థాయి క్రీడలు విజేతలకు బహుమతులు అందజేత

**డిండి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త,** సెప్టెంబర్ 18,19 తేదీలలో దేవరకొండ నియోజకవర్గ ఆటల పోటీలు జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ దేవరకొండ యందు నిర్వహించారు. డిండి మండల కబడ్డీ టీం అండర్ 17 లో డివిజన్ స్థాయిలో ప్రథమ బహుమతి గెలుపొందారు. ఇట్టి పోటీలలో గెలుపొందినటువంటి వారు జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్.కు ఎంపికయ్యారు. డివిజన్ స్థాయిలో గెలుపొందిన కబడ్డీ టీముకు మండల విద్యాధికారి గోప్య నాయక్ అభినందనలు తెలియజేశారు. కబడ్డీలో గెలుపొందిన వారు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో గెలుపొందాలని మండల విద్యాధికారి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఫిజికల్ డైరెక్టర్లు యాదయ్య, శ్రీను, శ్రీనయ్య, రవి, ఇద్దయ్య పలువురు పాల్గొన్నారు.






## కాటం మహేష్ కు ఘన నివాళి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం సోదరుడు కాటం రాములు కుమారుడు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కాటం మహేష్ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న డీసీసీ కార్యదర్శి కందిమల్ల శిశుపాల్ రెడ్డి ఆపార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి మహేష్ చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని, బంధువులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, దేవస్థానం మాజీ చైర్మన్ తెల్సూరు సైదులు, డైరెక్టర్ ఏర్పుల నరసింహ, నాయకులు సాగర్ల నాగరాజు, కాటం గణేష్, గుండెబోయిన శేషు, వంశీ, విగ్నేష్ ఉన్నారు.

## ప్రజాకర్షక పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజాకర్షక పథకాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పలువురు శుక్రవారం చైర్మన్ అమిత్ రెడ్డి సమక్షంలో ఉరుమడ్లలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన కోనేటి ఎల్లయ్య, కోనేటి నరసింహ, కోనేటి నాగయ్య, జన్నపాల బక్కయ్య, పాకాల లింగయ్య, రొయ్య గోపాల్, సుంకరబోయిన నాగయ్య, కోనేటి లింగస్వామి, సింగపంగ నరసింహలకు ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, జన్నపాల శ్రీను, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, ఉయ్యాల మల్లేష్, మేడబోయిన శ్రీను, వస్కుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో మెరిసిన ప్రతిభ

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 19**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పాఠశాలలకు వివిధ ఆటల విభాగంలో పోటీలను గురువారం నకిరేకల్ లోని మినీ స్టేడియంలో నిర్వహించారు బ్రాహ్మణ వెల్లంల పిఎంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బొడ్డుపల్లి చరణ్య ప్రథమ బహుమతి సాధించి తన ప్రతిభను చాటుకున్నది. చిన్నారి గెలుపు పట్ల పాఠశాల యాజమాన్యం,తోటి విద్యార్థులు, గ్రామస్తులు,అభినందనలు వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# పోషణ మాసం"ఉత్సవాలను వినూత్నంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త సెప్టెంబర్ 19**

పోషణ మాసం" పై శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ, సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతిరోజు వివిధ స్థాయిలలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమాలలో భాగంగా పాలిచ్చే తల్లులకు కౌన్సిలింగ్ నిర్వహించడం, పిల్లల లో లావు(ఒబేసిటీ) ఎక్కువ బరువును తగ్గించే ఆహారంపై అవగాహన కల్పించడం,పిల్లలకు పోషణ ఆహారంలో మగవారిని భాగస్వామ్యం చేయడం, స్థానిక వంటకాలను ప్రోత్సహించడం, పిల్లలు ఆడుకునేందుకు స్థానికంగా దొరికే చెక్క బొమ్మలు, కర్ర బొమ్మలు, మట్టితో తయారు చేసిన బొమ్మల వాడకం, వినియోగం, పౌష్టికాహార మిషన్ కింద వందరోజుల ప్రణాళికను రూపొందించడం, యోగ చేయడం, రక్తహీనత తగ్గించడం, గ్రామ ,వార్డు సభల నిర్వహణ, కిచెన్ గార్డెన్ల పెంపకం, కూరగాయల పెంపకం, పోషణ వాటికల నిర్మాణం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, హైజీన్, తాగునీరు, పరిశుభ్రత వంటి కార్యక్రమాలపై వివిధ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు పలు కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాలలో మహిళా శిశు సంక్షేమ శాఖతో పాటు, వైద్య ఆరోగ్యశాఖ, డిఆర్డిఏ, వ్యవసాయ,



రెవెన్యూ, హార్టికల్చర్, ఆర్డబ్ల్యూఎస్, స్వయం సహాయక మహిళా సంఘాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, పంచాయతీ, మున్సిపాలిటీలు భాగ స్వామ్యం కానున్నాయి. గత సంవత్సరం జిల్లా లోని దేవరకొండ తో పాటు, వివిధ ప్రాంతాలలో పోషణ మాసాన్ని వినూత్నంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం సైతం పోషణ మాసం కింద వినూత్న కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఉపయోగపడేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేకించి సిడిపివోలు అంగన్వాడీలలో కిచెన్ గార్డెన్ ల పెంపకంపై దృష్టి సారించాలని, సొంత భవనాలు ఉన్న 625 అంగన్వాడీ కేంద్రాలలో కనీసం 425 కేంద్రాలలో కిచెన్ గార్డెన్ పెంచాలని, ఇందుకు అవసరమైన మొక్కలను స్థానిక ఏపీఎంల ద్వారా తీసుకోవాలని, అవసరమైతే విత్తనాలను సైతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రహరీలు లేని అంగన్వాడీలకు బయో కంచె ఏర్పాటు చేయాలన్నారు. పోషణ వాటికలను పెంచాలని, ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ కేంద్రాలకు భవనాల కై స్థలాలను గుర్తించాలని చెప్పారు. స్థానిక శాసనసభ్యుల సహ కారంతో సిడిపివోలు ఒక రోజు పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అందరినీభాగస్వామ్యం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో నిర్వహించే గ్రామైక్య సంఘాల సమావేశాలలో ఇతర శాఖల తో పాటు, ఐసిడిఎస్, అంగన్వాడి కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని ,అన్ని అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు ఉండేలా చూడాలని, ఈ సమావేశాలలో ఆర్ బి ఎస్ కె ల గురించి మాట్లాడలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పోషణ మాసం సందర్భంగా పిల్లలకు నిర్వహించే పరీక్షలు, తదిత అంశాలపై వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కిచెన్ గార్డెన్లలో పెంచే కూర గాయలు, మొక్కలపై అవగాహన కల్పించారు. నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణకు తమ శాఖ తరపున సహకరిస్తామని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ కు అవసరమైన కిచెన్ గార్డెన్ ల పెంపకం తదితరు అంశాలపై డిఆర్డిఏ ద్వారా సహకార అందిస్తామని డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తెలుపగా, మహిళా సిస్ సంక్షేమ శాఖ జిల్లా అధికారి కృష్ణవేణి పోషణ మాసం ప్రాధాన్యతను ,రోజువారి నిర్వహించే కార్యక్రమాల షెడ్యూల్ ను సమావేశానికి తెలియజేశారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను ఆమె సమావేశానికి వెల్లడించారు.ఈ సందర్భంగా పోషణ మాసం పై రొపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి,సిడిపివోలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

### ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం
### వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం
### ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తాం
### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్



**పెద్ద అడిశర్లపల్లి 19 సెప్టెంబర్ ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పిఏపల్లి మండలం తిరుమల గిరి, గుడిపల్లి మండలంలోని జి.బీమనపల్లి గ్రామల కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన నాయకు లకు గులాబీ కండువాలను కప్పి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వా నించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.....వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా మారాయని అన్నారు. కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు అయిందన్నారు.బీఆర్ఎస్ లో చేరిన ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసిందని అన్నారు. కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా గ్రామాల్లో అడుగంటిన చెరువు లన్నీ ప్రస్తుతం జలకళతో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక మారుమూల గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందు తున్నదని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా కేసీఆర్ సర్కార్ అందజేసిందని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేసిందని అన్నారు. దశాబ్దాల భూవివాధాలను తెరదించి భూయజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించిందని అన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేశామని అన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్గురి వల్లపురెడ్డి రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, మాజీ సర్పంచ్ దేపావత్ నరేందర్, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు ఎర్ర యాదగిరి, సీనియర్ నాయకులు రాయనబోయిన శీను తదితరులు పాల్గొన్నారు.




## వంగమర్తి ఇసుక రీచ్ లో ఇసుకను ఇరిగేషన్, ఇందిరమ్మ ఇండ్లు వినియోగించుకునేలా తీర్మానం

### జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశంలో తీర్మానం
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ కలెక్టరేట్ సెప్టెంబర్ 19, ప్రభాత వార్త:** వంగమర్తి ఇసుక రీచ్ లో పూడిక ద్వారా తీసిన 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు,ఇతర అభివృద్ధి పనులకు వినియోగించు కునేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం తీర్మానించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.గత మే నెలలో నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో వంగమర్తి ముంపు ప్రాంతంలో సుమారు 8 లక్షలు ఇసుకను పూడిక తీత ద్వారా తీసుకొని ఇరిగేషన్ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అయితే ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఈ ఇసుకను ఇప్పటివరకు వినియోగించు కోనందున దాన్ని సద్వినియోగం చేసుకునే విషయమై కమిటీ చర్చించి ఐదున్నర లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను రాష్ట్రంతో పాటు, జిల్లాలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకునేలా నిర్ణయం తీసుకుంది. ఈ ఇసుకను టీజీ ఎండీసీకి బదలాయించడం ద్వారా టీజీఎండిసి నుండి ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, సాండ్ బజార్ కు కేటాయించేలా తీర్మానించారు. దీంతోపాటు జిల్లాలో మరో ఐదు ఇసుక రీచ్ ల ను గుర్తించి వాటి ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఇచ్చేందుకు సమావేశం చర్చించారు. కనగల్ మండలం ఎం. గౌరారం నుండి అనుముల, గుర్రంపోడు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, కనగల్ మండలాలలోని ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకనిచ్చేందుకు నిర్ణయించింది.వంగమర్తి, చిత్తలూరు మూసి ఎగువ ప్రాంతం నుండి తీసిన ఇసుకను కేతేపల్లి, కట్టంగూర్, నకిరేకల్, మండలాలలో ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకనివ్వాలని నిర్ణయించారు. తాటికల్ లో గత ఫిబ్రవరిలోనే ఏర్పాటుచేసిన ఇసుక రీచ్ నుండి తక్షణమే ఇసుకను సరఫరా చేసేందుకు రెవెన్యూ, పోలీస్, మైన్స్ శాఖ సహకారంతో ఇసుకను సరపరాలు చేసేందుకు గాను సమావేశం అంగీకరించింది. చిట్యాల లో ఉన్న ఇసుక కొరతను తీర్చేందుకు వెంటనే అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకునేలా సమావేశం ఆమోదించిందారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మైన్స్ ఏడి శామ్యూల్ జాకబ్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, గ్రౌండ్ వాటర్, టిజి ఎండిసి అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## నాణ్యమైన విత్తనాలే రైతులకు నిజమైన నేస్తం

### గుడిపల్లి మండలం లోని విత్తనోత్పత్తి క్షేత్రాల పరిశీలబయో టెక్నాలజీ విభాగం శాస్త్రవేత్త జె. రాజేందర్

**పెద్ద అడిశర్లపల్లి,19 సెప్టెంబర్ ప్రభాతవార్త:** గుడిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో,ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాల పంపిణీ" కార్యక్రమంలో భాగంగా ఈ ఖరీఫ్ సీజన్ లో రైతులకూ పంపిణీ చేసిన విత్తనాల (రీవిలీ 1638,లీబిబి 385) విత్తనోత్పత్తి క్షేత్రాలను హైదరాబాద్, రాజేంద్రనగర్ లోని వ్యవసాయ బయో టెక్నాలజీ విభాగం శాస్త్రవేత్త జె.రాజేందర్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షానికి వరి పైరులో చీడపీడల నివారణ చర్యల గురుంచి అవగాహన రైతుల కు అవగాహణ కల్పించారు.పత్తి పొలాలను సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రావుల పాండు,ఏఈఓ లు దెబోర, సర్దార్, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ ఆసుపత్రిల్లో ఖాళీలు భర్తీ చేయాలి

**బీబీనగర్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**
వెటర్నరీ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ డిమాండ్ చేశారు. జీఎంపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కొండమడుగు పశువుల ఆసుపత్రిని గొర్ల కాపరులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా గొర్రెలమేకల పెంపకదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లంల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ కొండమడుగు హాస్పిటల్ పరిధిలో సుమారు 8 గ్రామాలు ఉండడంతో గొర్రెలు, పశువులు అధిక సంఖ్యలో ఉన్నాయి తెలిపారు. ఈ ఆస్పత్రిలో ఒకే డాక్టరు ఉండడంవల్ల గొర్ల కాపరులకు, పశువుల కాపరులకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయి తెలిపారు. శుక్రవారం డాక్టరు సెలవు పెట్టడంతో హాస్పటల్ తాళం వేయడం జరిగిందని చెప్పారు. దీంతో గొర్రెల మేకల పెంపకదారులు హాస్పటల్ చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీసం



నట్టలనివారణ మందులు లేక రెండున్నర సంవత్సరాలు అవుతుందని, గొర్లకు కాలు ,గొంతు వ్యాధితో బాధపడుతున్నాయని హాస్పటల్లో సరిగ్గా సిబ్బంది లేక సరిపడా మందులు లేక పెంపకదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు, అటెండర్ పోస్టులను భర్తీ చేసి సరిపడే మందులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు కడెం బీరప్ప, మాజీ సొసైటీ అధ్యక్షుడు కడెం బాలమల్లయ్య, కడెం రాజు, బాలకృష్ణ, దొడ్డి భార్గవ్, జమాల్, మిర్యాల కుమార్ ,గొరిగే సిద్దులు, అశోక్ తదితరులు ఉన్నారు.

# ఎస్.బి.ఐ బ్యాంకు సిబ్బంది నిరక్ష్యం

**ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఖాతాదారులు**

**గంటల తరబడి వేచి చూస్తూ అసహనం వ్యక్తం చేస్తున్న వైనం**

**తీరు మార్చుకొని బ్యాంకు ఉద్యోగస్తులు**





**రామన్నపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని మండల ఎస్. బి. ఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు సిబ్బంది నిరక్ష్యం వల్ల తమ తమ పనుల కోసం రోజుల తరబడి బ్యాంకు చుట్టూ తిరిగినా వారి పనులు కాకపోవడంతో వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు సిబ్బంది అల సత్వంతో రోజుల తరబడి ఖాతా దారులు తిరగడంతో పాటు గంటల తరబడి బ్యాంకు వద్ద నిరీక్షించినా వారి పనులు కాకపోవడంతో వారు ఎవరికి చెప్పుకోవాలో తెలియక దిక్కు తోచని స్థితిలో తీవ్ర ఆందోళన చేస్తున్నారు. ఈ బ్యాంకులో కనీసం మేనేజర్ అందుబాటులో లేక నెలలు గడుస్తున్న పట్టించుకున్న నాథుడే లేడు. ఇదే అవకాశంగా తీసుకుంటున్న సిబ్బంది వారు, నిరక్ష్యం తో పాటు వారి చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నట్లు పలువురు ఖాతాదారులు ఆరో పిస్తున్నారు. ఇలాగే బ్యాంకు సిబ్బంది సేవలు కొనసాగితే ఖాతాదారులు ఈ బ్యాంకు సేవలకు దూరంగా పోవాల్సిన పరిస్థితి దాపురించేలా ఉంటుందని పలువురు ఖాతాదారులు తీవ్రంగా ఆరో పిస్తున్నారు. ఈ బ్యాంకులో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది ఖాతాదారుల పట్ల చాలా దురుసుగా ప్రవర్తిస్తూ వారిపై తీవ్ర పదజాలంతో దూషిస్తూ అవమానపరుస్తున్నారని పలువురు బాధిత ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్యాంకులో పనిచేసే ఉద్యోగస్తుల పట్ల గతంలో తీవ్ర ఆరోపణలు వచ్చిన సంబంధిత అధికారులు ఈనాడు పట్టించుకోలేదని, ఇప్పటికైనా పరిస్థితి తీవ్రతను గుర్తించి సంబంధిత ఉన్నతాధికారులు వీటిపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకొని, బ్యాంకు సేవలు సక్రమంగా జరిగేలా చూడాలని పలువురు ఖాతాదారులు, స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం దృష్టి సారించింది..

**భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి.**

**వలిగొండ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి,విద్యాభివృద్ధిపై దృష్టి సారించిందని భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ 69వ అండర్ 17 సంవత్సరాలలోపు బాల బాలికలకు జిల్లా స్థాయి కబడ్డీ క్రీడల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు అన్నం పెట్టే రైతన్నకు, వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి అధిక నిధులు కేటాయించారని, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల, సంక్షేమ వసతి గృహాల, సంక్షేమ పాఠశాలల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశలో మార్గదర్శకాలు జారీ చేశారన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా పాఠశాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, ముఖ్యంగా ప్రహరీ గోడలు తరగతిగదులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఇకనుంచి ప్రతి నెల పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశలో ప్రభుత్వం అధికారులు పని చేస్తుందని అన్నారు. క్రీడల నిర్వహణకు, బహుమతులకు సహకరించిన పసల విజయానంద్, వారి



తల్లిదండ్రులను ఎమ్మెల్యే కుంబం ఘనంగా సన్మానించారు. అనంతరం మోడల్ స్కూల్ ను మోడల్ స్కూల్ వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. మోడల్ స్కూల్ కాలేజీలో వసతి గృహంలో కేర్ టేకర్ పోస్టును భర్తీ చేయాలని, ఆవరణలో సిసి వేయించాలని, నీటి వసతి కల్పనకు బోరు మోటర్ కేటాయించాలని, తరగతి గదులకు డోర్లు, కిటికీలు, గ్రిల్స్, ఫ్యాన్లు, లైట్లు, గ్రైండర్, కోతుల బెడద, బాత్రూంలకు డోర్లు, వంటగది షెడ్, కంప్యూటర్ రూమ్ కు కిటికీలు డోర్లు ఏర్పాటు చేయాలని, మోడల్ స్కూల్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, తరగతి గదులను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎంఈఓ సుంకోజు భాస్కరాచారి, వ్యాయామ ఉపాధ్యాయులు, 17 మండలాల క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్**

**రామన్నపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** విద్యార్థినీ, విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్ సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి గవ్వ జ్యోతి సమక్షంలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయని, వీటిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత గా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే విద్యాహక్కు చట్టం, ఫోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు అరికట్టే చట్టాలు, చెడు వ్యసనాలకు ప్రభావితం కాకుండా కాపాడే చట్టాలు,బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు అడ్డుకునే చట్టాల గురించి విద్యార్థులు తప్పనిసరిగా తెలుసుకోవాలని గణేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త

# కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**వలిగొండ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :** ఇటీవల కాలంలో పెళ్లిళ్లు చేసుకున్న 50 మంది ఆడపడుచులకు ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు కాగా శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో ఏర్పాటుచేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురి అయి ఆసుపత్రిలో చికిత్స పొందిన 25 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీదల సంక్షేమం కోసం, సబండ వర్గాల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శేఖర్ రెడ్డి, తాసిల్దార్ దశరథ, నయాబ్ తాసిల్దార్ పల్లవి ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఆర్ఐలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు చేనేత మనవడుగకు ముప్పు



**మోత్కూర్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వ విధానాలతో చేనేత పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, చేనేత వస్త్రాలపై జి ఎస్ టి ని 18 శాతం పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, చేనేత వృత్తి రక్షణకు కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మోత్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ... వస్తుసేవల పన్ను జిఎస్టి తో విప్లవత్మాకమైన మార్పులను తెచ్చామని గొప్పలు చెపుతున్న కేంద్రంలోని బీజేపీ సర్కార్ కొత్త పన్నులతో సామాన్యుడి నడ్డి విరుస్తుందని, దేశంలో వ్యవసాయం తరువాత లక్షలాది మందికి జీవనాధారంగా ఉన్న చేనేత రంగంపై మోడీ ప్రభుత్వం ఉక్కు పాదం మోపి, చేనేత వస్త్రాలపై 5 శాతం ఉన్న జిఎస్టి ని, ఏకంగా 18/ శాతనికి పెంచి ఈ నెల 22 నుండి అమల్లోకి తేవాలనే నిర్ణయం చేనేత పరిశ్రమ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. నూలు రంగుల రసాయనాల ధరలు పెరిగినప్పటికీ, ఎంతో నాణ్యత నైపుణ్యం కలిగిన పోచంపల్లి చేనేత చీరలు దేశ విదేశాలలో ఎంతో ప్రమర్యం పొంది ఎన్నో అవార్డులు అందుకున్నారని తెలిపారు. అలాంటి చేనేత వస్త్రాలపై జిఎస్టి ని 18/శాతం పెంచి, మిల్లులో తయారయ్యే సింథటిక్ పాలిస్టర్ వంటి వస్త్రాలపై 12 శాతం నుండి 5 శాతానికి జిఎస్టి తగ్గించిందని మండిపడ్డారు. నాశిరకం చీరెలు తక్కువ ధరలకు లభించడంతో వినియోగదారులు వాటినే కొనుగోలు చేస్తారని, దీనితో చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది చేనేత కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే చేనేత పై జిఎస్టి ని పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ రక్షణకు చేనేత కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# రైతు బాంధవుడు బీ ఎల్ ఆర్

మిర్యాలగూడ. సెప్టెంబర్ 19 ప్రభాతవార్త





బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రైతు బాంధవుడు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ కొనియాడారు. నియోజకవర్గ రైతులందరికి ఒక యూరియా బస్తా ఉచితంగా ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డికి రూ. 2 కోట్ల చెక్కు ఇవ్వడం పట్ల శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఆయనను అభి నందించి మాట్లాడారు. రైతుల కండల్లో ఆనందం చూడడానికి కృషి చేసిన మహా నాయకుడిని. ప్రజలు గుండెల్లో పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు అనంతరెడ్డి.అధ్యక్షులు అనుముల మధుసూదన్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి పాప చెన్నారెడ్డి.నాయకులు నామిరెడ్డి నరసింహా రెడ్డి. పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి.శ్రీరాంరెడ్డి. వెంకటరెడ్డి.నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పోషక ఆహార ప్రాముఖ్యత తెలిపేందుకే పోషణ మాసోత్సవాలు

మిర్యాలగూడ. సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

పోషక ఆహారం యొక్క ప్రాముఖ్యతను తల్లి దండ్రులకు తెలిపేందుకే పోషణ మాసోత్స వాలు నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూ సీడీపీఓ మమత అన్నారు. శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిదండ్రులు సంరక్షకులకు ఆహార తయారీ పై అవగాహన కల్పించి వంటకాల పోటీలు నిర్వహించారు. అనంతరం వారు తయారు చేసిన వివిధ రకాల పోహకాహార పదార్థాలను ,చిరుదాన్యాలను ప్రదర్శించి చిన్నారులు గర్భిణీ బాలింతలకు పోషకాహార ప్రాముఖ్యతను గురించి తెలిపారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నజీమా బేగం, అంగన్వాడీ టీచర్స్ అరుణ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డిండిలో పోషణ పక్షోత్సవాలు

డిండి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త,



మండల కేంద్రమైన డిండిలోశుక్రవారం రోజున జిల్లా పరిషత్ హైస్కూల్లో పోషణ పక్షం కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ చంద్రకళ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు పోషణలోపం లేకుండా తినవల సిన ఆహారం గురించి మరియు కిషోర బాలికల వ్యక్తిగత శుభ్రత గురించి గర్భిణీలు, చిరుధాన్యాలు, సిరి ధాన్యాలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు ఇవ్వాలని, 18 సంవత్సరాల వరకు ఆడపిల్లలు పెళ్లి చేసుకోకూడదని ఈ కార్యక్రమంలో డిండి పి హెచ్సి డాక్టర్ హరికృష్ణ, సూపర్వైజర్ రేణుక, టీచర్లు, అంగన్వాడీ టీచర్లు, పిల్లలు పాల్గొన్నారు.గోనబోయినపల్లిలో.... శుక్రవారం రోజున మండల పరిధిలోని గోనబోయి నపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మూడు అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమం అంగన్వాడీ సూపర్వైజర్ రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషకాహారం గురించి చిరుధాన్యాలు సిరి ధాన్యాలు, కాయగూరలు పండ్లు పాలు గుడ్లు ఆహార పదార్థాల వల్ల మనకు లభించే పోషకాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో గర్భిణీ, బాలింతలు, అంగన్వాడి టీచర్లు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకాపర్తి జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :



నకిరేకల్ పట్టణ కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత రెండురోజులుగా నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో చిట్యాల మండలం లోని పెద్దకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్17 విభాగంలో బాలికలు, బాలురు ఖోఖో ఆటలో ప్రథమ బహుమతి సాధించారు. విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, గ్రామ పెద్దలు సంతోషం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు

## మేడి ముత్తమ్మ మృతికి మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ ఘన నివాళులు

కట్టంగూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త,



మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి రాములు (టైలర్ రాములు) మాతృమూర్తి మేడి ముత్తమ్మ అకాల మరణం చెందడంతో కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళు లర్పించిన వారిలో నకిరేకల్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థా పకులు, టిఆర్ఎస్ మండల నాయకు లు పెద్ది బాలనరసింహగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీను, మాజీ వార్డ్ మెంబర్ రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, పోగుల నరసింహ, టిఆర్ ఎస్ మండల నాయకులు పోగుల అంజయ్య, ఎరుకల లక్ష్మయ్య ఉన్నారు.

## ముస్లిం మైనార్టీ కమిటీ హాల్ పక్కన స్థలం స్వాహా

మితిమీరి పోతున్న కబ్జా దారులు....!!

చూసి చూడనట్టుగా అధికారుల యంత్రాంగం....!!



**ప్రభాత వార్త నకిరేకల్ సెప్టెంబర్ 19** నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని స్టేడియం రోడ్డులో ఉండబడిన మైనార్టీ ప్రభుత్వ పాఠశాలను స్కూల్ నడవకపోవడంతో అట్టి పాఠశాలను మైనార్టీ వాళ్లకు కమిటీ హాలుగా వినియోగించుకోవడం కోసం కేటాయించారు. ఈ యొక్క కమిటీ హాల్ పక్కన ఉండబడిన ప్రభుత్వ కొంత ఖాళీ స్థలము మిగిలింది. ఈ స్థలంపై కబ్జాకోరుల కన్ను పడింది. ఇట్టి స్థలాన్ని గుర్తుతెలిని వాళ్ళు కబ్జాపెట్టి ఇల్లు నిర్మాణం చేసినారు. గత ఆరు సంవత్సరాల క్రితం గోడలు లేపి ఇల్లు నిర్మిద్దామని అనుకున్నదే తడువుగా ఈ నిర్మాణాన్ని కబ్జా చేసి నిర్మాణాన్ని నిర్మించే క్రమంలో ఆ నోటా, ఈ నోట బయటపడడంతో, రాజకీయ అండదండలతో కబ్జా పెట్టినారు,అని ప్రజలు అనుకుంటున్నారు. కబ్జా దారులపై గతంలో ప్రజల నుండి ఫిర్యాదులు చేసిన మున్సిపాలిటీ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పట్టించుకోలేదని పోలేదని. ఇట్టి స్థలానికి మున్సిపాలిటీ వారు ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదు.అని, తక్షణమే అధికారులు స్పందించి కబ్జా రాయులపై తగు చర్యలు తీసుకోవాలని నకిరేకల్ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.




## అంగన్వాడీ కేంద్రం లో పోషణ మాసం

మాడుగులపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త




మండల పరిధిలోని కొయ్యపాడుఅంగన్వాడీ కేంద్రంలో, పోషనామాసం కార్యక్రమం లో భాగంగా,గర్భిణీ మహిళలకు,భాలింతలకు,తీసుకోవలసిన ఆహారం, జాగ్రత్తలపై అవగాన,కల్పించిన అంగన్వాడీ టీచర్ పార్వతమ్మ. మహిళలు ఆహారం విషయంలో,ఆకుకూరలు,పప్పులు,పల్లీలు, మునగాకు, రాగులు వంటి ఆహార పదార్దాలుతీసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో వారి వెంట ఆయా, రాము లమ్మ,ఆశ యాదమ్మ, భాలింతలు,గర్భిణీలు ఖిషోభాలికలు మొదలగువరున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ. సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

దామరచర్ల మండల పరిధిలో గల కొండ్రపోల్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు దామరచర్ల ఏఈ అబ్దుల్లా హబీబ్ శుక్రవారం తెలిపారు. 11 కేవీ కొండ్రపోల్ ఫీడర్ లైన్ షిఫ్టింగ్ పనులు చేపడుతున్నందున ఫీడర్ కింద ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. కావున విద్యుత్ వినయోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

## జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఈనెల 20న మిర్యాలగూడ పట్టణ మండల సిఐటియు జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు సిఐటియు పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి తెలిపారు. పట్టణంలోని హనుమాన్ పేట సిఐటియు కార్యాలయంలో ఈ జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని దీనికి సిఐటియు జిల్లా సహా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి లు హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో కార్మికుల సమస్యలు, జిల్లా మహాసభలు ఏర్పాట్లు. సభ్యత్వ నమోదుల పై చర్చించి ఉన్నట్టు తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు

## పోషక ఆహార ప్రాముఖ్యత తెలిపేందుకే పోషణ మాసోత్సవాలు.

సూపర్వైజర్ నజీమా బేగం

**మిర్యాలగూడ. సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** పోషక ఆహారంపై ప్రాముఖ్యతను తల్లి దండ్రులకు తెలిపేందుకే పోషణ మాసోత్స వాలు అంగన్వాడి సూపర్వైజర్ నజీమా బేగం తెలిపారు మిర్యాలగూడ సీడీపీఓ మమత ఆదేశానుసారం శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిదండ్రులు సంరక్షకులకు ఆహార తయారీ పై అవగాహన కల్పించి వంటకాల పోటీలు నిర్వహించారు. అనంతరం వారు తయారు చేసిన వివిధ రకాల పోహకాహార పదార్థాలను ,చిరుదాన్యాలను ప్రదర్శించి చిన్నారులు గర్భిణీ బాలింతలకు పోషకాహార ప్రాముఖ్యతను గురించి తెలిపారు. కార్య క్రమంలో అంగన్వాడీ టీచర్లు అరుణ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



*నేరేడుచర్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు, మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో పి సోమసుందర్ రెడ్డి తాహసిల్దార్ సురగి సైదులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఎల్ శ్రీనివాసరావు లు ఉత్తమ ఉపాధ్యాయులగ ఎంపికైన టి నారాయణమ్మ , జె శ్రీనివాస్, ఏ అశోక్ కుమార్ , టి రామమూర్తి, బి బికోజి,ఎస్ డి అఫ్రూన్ సిహెచ్ సరిత పి రవికుమార్ బి వెంకటేశ్వరరావు వి రాజేష్ ఎన్ గోపి తేజస్విని వి రవీందర్ రెడ్డి లను పూలమాలలతో శాలువాలతో జ్ఞాపకలతో ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం బాలు కట్ట పరశురాములు టి రవీందర్ రెడ్డి ఉపాధ్యాయ సంఘాలనాయకులు వై సత్యనారాయణ రెడ్డి ఆర్ శ్రీనయ్య ఎం సైదులు అక్కయ్య బాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :*



మున్సిపాలిటీ ఆధ్వర్యం లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో శుక్రవారం లింగ గిరి, మేళ్ళ చెరువు బైపాస్ రోడ్ లో ప్రధాన రహదారికి ఇరు వైపులా పెద్ద మొత్తం లో డంప్ చేయ బడిన చెత్త ను పూర్తిగా శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఇక్కడ తొలగించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించా రు. అలాగే సమీపం లోని పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న చెత్త కుండి చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు, కంప చెట్లు చెత్తను మున్సిపల్ స్టాఫ్ అందరు స్వచ్ఛందంగా శ్రమదానం చేసి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాసరెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం అశోక్, పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ పద్మ, వార్డ్ ఆఫీ సర్ మమతా, హరీష్, నర సింహ, కంప్యూటర్ ఆపరేటర్ సైదులు, జవాన్లు ఇతర మున్సి పల్ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ



*..హుజూర్ నగర్ రూరల్,సెప్టెంబర్19,ప్రభాతవా*

మ్తండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు యూత్ ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు,జామెట్రి బాక్స్ లను మండల విద్యాధికారి సైదా నాయక్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ ఫర్ సేవా సంస్థ క్లస్టర్ కో ఆర్డినేటర్ చిక్కుళ్ళ చరణ్ ప్రసాద్ ఆధ్వర్యంలో పూర్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిక్కుళ్ళ గోవింద్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు 12,000 రూపాయలు విలువచేసే బ్యాగులు, నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. యూత్ ఫర్ సేవా సంస్థ పేద విద్యార్థులకు చేస్తున్న సేవలు అద్భుతమని వారిని అభినందిస్తూ, విద్యార్థులు వారి సేవలు వినియోగించుకొని చదువులో బాగా రాణించి, మంచి పౌరులుగా ఎదగాలని ఆకాక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పుల బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు శివకుమార్, సీఆర్పీలు రమేష్, బ్రహ్మం పాల్గొన్నారు.

## కార్మికుని మృతికి సంతాపం

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :*

పట్టణంలో మార్బుల్ వర్కర్ గా పనిచేస్తున్న చిట్యాల యల్లయ్య శుక్రవారం అకాలంగా మరణిం చగగా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్ , నాయకులు ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబానికి రూ 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ప్రమాద బీమాను రూ 6.30 లక్షల నుండి రూ 10 లక్ష లకు, సహజ మరణానికి ఇచ్చే రూ 1.30 లక్షలను రూ 2 లక్షల కు పెంచారని, కానీ దీన్ని ఒక ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పగించడం ద్వారా ప్రభుత్వం కార్మికుల సంక్షేమ ఆర్థిక సహా యం అందించకుండా తప్పుకోవ డంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కొమర రాజు, అంజయ్య, ఉపతల నరేష్, ఉపతల రామకృష్ణ, ే నాగుల మీ రా, పిహాల్ రాజు, రాము డు, సైదులు, వెంకటే శ్వర్లు, ప్రభాకర్ పాల్గొ న్నారు.

## టీటీడీ లోకల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా శంకర్ గౌడ్ నియామకం పట్ల హర్షం



*నేరేడుచర్ల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

తిరుమల తిరుపతి దేవస్థానం స్థానిక సలహా కమిటీసభ్యుడిగా ,హైదరాబాద్ హిమాయత్ నగర్ టీటీడీ చైర్మన్ గా జనసేన పార్టీ ఇంచార్జ నేమూరి శంకర్ గౌడ్ గారినియామకంపట్లహుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు,ఆయన శుక్రవారం నేరేడుచర్లలోమాట్లాడుతూ నేమూరి శంకర్ గౌడ్ గత 20 సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ వెంట ఉంటూ జనసేన పార్టీ ఇంచార్జి గా పదవి బాధ్యతలు నిర్వహిస్తూ, ఎన్నో పోరాటాలు, సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారని , పార్టీ నిర్మాణ దశ నుండి కష్ట పడి పని చేస్తున్న వ్యక్తిని పవన్ కళ్యాణ్ గుర్తించి ఈ పదవి ఇవ్వడం హర్షణీయమన్నారు, రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా జనసేన పార్టీ బలోపేతం అయ్యే విధంగా పవన్ కళ్యాణ్ ఆలోచనలు ఉన్నాయి అని తెలిపారు ఈ కార్యక్రమంలో కొమ్మరాజు శ్రీను, కాటికం గోపాల్,శివ, వాసు, మట్టయ్య, ప్రసాద్, అర్జున్, వెంకన్న, జనసైనికులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 109 మందికి వైద్య పరీక్షలు



*నేరేడుచర్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం లో భాగంగా శుక్రవారం నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 109 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారిణి సౌమ్యశ్రీ తెలిపారు. స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ శ్రావణి 63 మంది మహిళలకు, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ రూఫస్ రాజ్ కుమార్ 46 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు చికిత్స అందించినట్లు తెలిపారు.

## ఎన్నికల హామీలు అమలు చేసేంతవరకు ఉద్యమం



*నేరేడుచర్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేంతవరకు ఉద్యమం చేపడతామని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు హెచ్చరించారు. ఆయన శుక్రవారం నేరేడుచర్లలో సిపిఐ ప్రజా సంఘాల బాధ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే, సాధ్యం కానీవాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం సరికాదని ఎన్నికల సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రతి బాలికకు ఎలక్ట్రానిక్ స్కూటీ ఉచితంగా అందిస్తామని 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి నాలుగు వేల పెన్షన్లు వికలాంగులకు 6000 అందిస్తామని కౌలు రైతులకు కూడా ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఉపాధి హామీలో పనిచేస్తున్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయల ఆత్మీయ భరోసా అందిస్తామని ప్రతి మండల కేంద్రంలో బీసీలకు 50 షాపింగ్ మాల్స్ తో కూడిన దుకాణాల నిర్మించి ఉచితంగా అందిస్తామని ఎన్నెన్నో వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి నేడు అవన్నీ మర్చిపోయి ప్రజలను తప్పుదోవ పట్టించిందని విమర్శించారు. నేడు రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు బంద్ అయ్యాయని త్వరలోనే పాఠశాలలు కాలేజీలు మూత వేసే పరిస్థితి దాపురించిందని యూరియా ఇక్కట్లు పాలకులు గమనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కత్తి శ్రీనివాసరెడ్డి చిలక రాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ నాయకులు చందమళ్ళనవీన్ మచ్చ సందీప్ తదితరులు పాల్గొన్నారు




## మహాత్మా గాంధీ యూనివర్సిటీ టీపిడిఎంఏ సహాయ కార్యదర్శిగా ప్రవీణ్ రెడ్డి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



మహాత్మా గాంధీ యూనివర్సిటీ తెలంగాణ డిగ్రీ అండ్ పీజీ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (టిపిడిఎంఎ) సహాయ కార్యదర్శిగా నేరేడుచర్ల న్యూ అరబిందో డిగ్రీ కళాశాలకు చెందిన కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్ కుమార్ రెడ్డి నియమితులైనారు. చౌటుప్పల్ లో జరిగిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిపిడిఎంఏ జిల్లా కార్యవర్గ సమావేశంలో గురువారం 2025 27 విద్యా సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ఎన్నుకున్నారు, ప్రవీణ్ రెడ్డి గతంలో టిపిడిఎంఏ ఉమ్మడి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా, సూర్యాపేట జనరల్ సెక్రటరీగా పని చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గంలో సహాయ కార్యదర్శిగా నియమించడం ఆనందదాయకమని అన్నారు.తన నియామకం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు బి సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యాద రామకృష్ణ, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు తీగుళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యంగౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ విజయ దుర్గ ఆలయానికి ఇన్వర్టర్ విరాళం

*నేరేడుచర్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోనిశ్రీ విజయదుర్గ ఆలయానికి శుక్రవారం స్థానిక ప్రముఖ వ్యాపారులు యాదా అనిల్, యాద శేఖర్ లు 20వేల రూపాయల విలువ గల ఇన్వర్టర్ ని ఆలయ కమిటీకి అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మాజీచైర్మన్ కే సూరిబాబు, భువనగిరి అంజయ్య, కొణతం రాంరెడ్డి, కట్ట గణేష్ రెడ్డి తదితరులు ఉన్నారు

## 22 నుండి 2 వరకు శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు విజయవాడలోని కనకదుర్గ ఆలయంలో పోలి ఉండే విధంగాఅత్యంత వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు నిర్వహించడానికి ఆలయ కమిటీ ఏర్పాట్లను పూర్తి చేశారు, ఈనెల 22న సుప్రభాత సేవ, మంగళ వాయిద్యాలు పంచామృత అభిషేకం, గోపూజ విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం పంచాంగవ్యప్రాశనం, దీక్ష ధారణ , అఖండ జ్యోతి స్థాపన భగవత్ ధ్వజారోహణ, దేవత ఆహ్వానము, వాస్తు ,క్షేత్రపాలక నవగ్రహచతు షష్టియోగిని, సర్వతోభద్ర మండల ప్రధాన కలశ స్థాపన, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగములు, వేద పారాయణములు, కుంకుమార్చనలు, దర్బారు సేవ, లతోపాటు ఈనెల 22న అమ్మవారిని శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి, 23న శ్రీ గాయత్రీ దేవి, 24న శ్రీ అన్నపూర్ణాదేవి, 25న శ్రీ కాత్యాయిని దేవి, 26న శ్రీ మహాలక్ష్మి ్మ దేవి, 27న శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి, 28న శ్రీ మహా చండీ దేవి, 29న శ్రీ సరస్వతి దేవి, 30న శ్రీ దుర్గా దేవి, అక్టోబర్ 1న శ్రీ మహిషాసుర మర్దిని దేవి, అక్టోబర్ 2న శ్రీ రాజరాజేశ్వరి దేవి శక్తి స్వరూపులుగా అలంకరించడానికి ఏర్పాట్లు చేశారు,21నుండి 29వ తేదీ వరకు బతుకమ్మ వేడుకలు,24న శ్రీ నింబ మహాలక్ష్మి ్మ సమేత శ్రీ అశ్వర్థ నారాయణ స్వామి వారి శాంతి కళ్యాణం, 27న శ్రీ వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అదేరోజు సుమారు 20వేల మందికి మహా అన్నదాన ప్రసాద వితరణ,30 న శ్రీ చండీ సప్తశతి హోమము, అక్టోబర్ 2 విజయదశమి రోజున షమీ పూజ, అక్టోబర్ 4న వేలాదిగా తరలివచ్చే భక్తుల నడుమ అమ్మవారి ఉత్సవ మూర్తి ఊరేగింపు మేళ తాళాలు, చెక్క భజనలు, బ్యాండ్ మేళం, దాండియా, కనివినీ ఎరగని రీతిలో కనువిందు చేసే బాణాసంచా విన్యాసాలతో పట్టణ పురవీధుల్లో అమ్మవారి శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.

# ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను పాటించాలి

యాదగిరిగుట్ట సెప్టెంబర్ 19 ప్రభాతవార్త.

యాదగిరిగుట్టలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవా పక్షోత్స వాల్లో భాగంగా స్వచ్ఛభారత్ నిర్వహించిన బాజపా నాయకులు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని యాదగిరిపల్లి ఆరోగ్య కేంద్రానికి వచ్చేటువంటి రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటున్నారని టాయిలెట్లు నిరుపయోగంగా లేవని తెలిపారు. పేరుకు మాత్రమే యాదగిరిగుట్ట పట్టణ యాదగిరిపల్లి ఆరోగ్య కేంద్రం ఉందని ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉండే డాక్టర్లకు సంభంధిత అత్యవసర సేవల విషయమై వసతులు, ప్రతి



నిత్యం జాప్యం జరుగుతుందని స్థానికులకు ఆరోగ్య విషయంలో రోగులకు తప్పని తిప్పలుగా మరాయని పట్టణంలో ఏ ఒక్కరికి జ్వరం వచ్చిన భువనగిరి వెళ్లాల్సి న పరిస్థితి నెలకొంటుందన్నారు, తక్షణమే 24 గంటలు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండే విధంగా, డాక్టర్లను ఏర్పాటు చేసి పేషంట్స్ కు సరిపడ బెడ్ల సంఖ్యను పెంచాలన్నారు, హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రం చేసి ప్రభుత్వానికి చేరవేసే విధంగా బీజేపీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్, పట్టణ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమోళి, ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్ ,దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ, పాలుగుల సురేష్ ,లేంకలపల్లి శ్రీనివాస్ ,భువనగిరి శ్యాంసుందర్, బెలిదే అశోక్, సుడుగురాజు రెడ్డి, బుగ్గ శ్రీకాంత్, బోడ బుచ్చిబాబు ,కోలనరసింహ, అజయ్, అనిల్ ,మెరుగు వెంకటేష్, చిన్న, శ్రావణ్, సంద ప్రవీణ్ ,నరేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మండల జర్నలిస్టుల ప్లాట్ల సమస్యలను పరిష్కరిస్తా

మోటకొండూర్ సెప్టెంబర్ 19 ప్రభాత వా

మోటకొండూర్ ప్రజలకు ప్రభుత్వానికి వారది పత్రికలేనని, నిజాయితీగా నిర్భయంతో కచ్చితత్వంతో జర్నలిస్టులు పనిచేసి ప్రజల్లో నెలకొన్న సమస్యలను వెలికి తీయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన శుక్రవారం మోటకొండూర్ మండల కేంద్రంలో నూతన మోటకొండూర్ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విలేకరుల సంక్షేమం కోసం పాటు పడుతుందని అన్నారు.



మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రం వరకు జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కరించడంలో పార్టీలకతీతంగా కృషి చేయాలని అన్నారు. మోటకొండూర్ లో జర్నలిస్టులకు కేటాయించిన ప్లాట్ల సమస్య త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్ర మంలో మోటకొండూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చామల మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు షేక్ ఉస్మాన్, ప్రదాన కార్యదర్శి గుర్రాల నాగరాజు, జాయింట్ సెక్రటరి సూదగాని నవీన్ గౌడ్, సహాయ కార్యదర్శులు కోల పరుషరాములు, పుల్లె నరేష్ యాదవ్, కోషాదికారి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గట్టికొప్పుల శ్రీనివాస్, వివిద శాఖల అధికారులు, వివిద పార్టీల నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం

రాజాపేట సెప్టెంబర్ 19 ప్రభాతవా



రాజపేట పట్టణ కేంద్రంలోగౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన శ్రీరామోజు జయమ్మ కి ఫౌండేషన్ అధినేత గౌటే లక్ష్మణ్ శుక్రవారం 50 కిలోల బియ్యాన్ని అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు వెంకటేష్, జాంగిర్, వరిమడ్ల కనకయ్య, గౌటే కృష్ణ, గౌటే సతీష్, ఎనబోయిన వెంకటేష్, గౌటే అరుణ్, దార్ల కనకరాజు, గౌటే భాస్కర్, గౌటే హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి కేటీఆర్ ను కలిసిన రాజపేట టిఆర్ఎస్ నాయకులు

రాజాపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవా



రాజపేట మండల జలసాధన సమితి, టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా హైదరాబాదులో కలిశారు. రాజపేటకు నది జాలాల సాధన గురించి ఈ సందర్భంగా ఆయనకు జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ గుర్తు చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రాజపేటకు కాల్వల ద్వారా నీటిని సాధించే విషయంపై చర్చిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి తెలిపారు. చలిమిడి వెంకటేశం తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రాజాపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రాజాపేట అంబేద్కర్ నగర్ లో గొల్లపల్లి సత్తయ్య ఇటీవల మరణిం చగా ఆ కుటుంబనికి శుక్రవారం జై శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో (168వ ) ..5000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమం లో చెలమన పల్లి లక్ష్మన్, బిర్రు సురేష్, చిగుళ్ల బిరయ్య, సాధనబోయిన శంకర్, గోళ్లేన సురేష్, కోయ మధు, దొలమ అభయ్, ఎర్రగోకుల కృష్ణా, చింతల కృష్ణ ,చింతల దాసు, గొల్లపల్లి శ్రీను డప్పు ముని ,కుటుంబ సభ్యులు ,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజపేట కుమ్మర సంఘం కమిటీ ఏకగ్రీవం



రాజపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రాజపేట పట్టణ కుమ్మర సంఘం కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయాకర్ రావు, ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ బోనాల వెంకటేశం, కోకో కన్వీనర్ తౌటి కృష్ణమూర్తి, కల్లూరి వెంకటేశం, ఇంద్రపాల ఆంజనేయులు, నాగపురి పుల్లయ్య, చల్మలపల్లి లక్ష్మణ్ లు పాల్గొని రాజపేట పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. రాజపేట పట్టణ అధ్యక్షులుగా చలమల్లపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి నాగపురి ప్రవీణ్, కోశాధికారి పారేల్లి శ్రీనివాసులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# యాదగిరి గుట్ట వార్త

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి



తుర్కపల్లి ,సెప్టెంబర్ 19 ప్రభాతవా

ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జానయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం బబులు నాయక్ తండ, పెద్దతండ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద తండాలో 10 ఇండ్లు మంజూరైనట్టు అట్టి 10 ఇండ్ల పనులు నిర్మాణ దశలో ఉన్నాయని ,బాబుల్ నాయక్ తండాలో 5 ఇండ్లకు గాను 5 ఇండ్లు నిర్మాణం దశలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి, పెద్దతండ పంచాయతీ కార్యదర్శి స్వరూప, బబ్బులు నాయక్ తండ పంచాయతీ కార్యదర్శి అల్తాఫ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

## రెడ్డి సత్రంలో కోల్పోయిన పూర్వ వైభవం



యాదగిరిగుట్ట సెప్టెంబర్ 19 ప్రభాతవార్త.

యాదగిరిగుట్టలో ఒకప్పుడు నిత్యం యాత్రికుల బసతితో కలకలలాడుతున్న తెలంగాణ యాదగిరిగుట్ట రెడ్డి సంక్షేమ సంఘంలో పూర్వ వైభవం కోల్పోయిందని రెడ్డి బంధువులు ఆవేదన భావోద్వేఘలతో ప్రభలుతున్నారని దీనికి సంభంధించి పేద రెడ్డిబంధువులు ఇచ్చిన విరాళాలు తప్పుదోవా పడుతున్నాయని యాదగిరిగుట్ట రెడ్డి సంక్షేమ సంఘం సంభంధిత ఖాతాలో చేరట్లేదని, అన్నదానా విరాళాలలో కూడా అవకతవకలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న రెడ్ల సంక్షేమ సంభంధిత బంధువులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయమై అధ్యకుడు, కోశాధికారులు న్యాయస్థానంలో ఎదురుకుంటున్న పలు అవినీతి ఆరోపణలు ఇట్టి విషయం పై తెలంగాణ రెడ్డి కూటింభికులు సమీక్రుతమై ఎలాంటి అవినీతి లేకుండా మరల పూర్వ వైభవం తీసుకురావాలని వ్యక్తం చేశారు....

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన చేసిన స్పెషల్ ఆఫీసర్

తుర్కపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవా



త్తుర్కపల్లి మండలం బాబులు నాయక్ తండాలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని గ్రామ స్పెషల్ ఆఫీసర్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామ చంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారొ ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి :ఎంఈఓ

*నాగారం సెప్టెంబర్ 19 ప్రభాత వార్త.*

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు శుక్రవారం నాగారం మండల




పరిధిలోని పసునూరు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం మోడల్ స్కూల్లో చదివిన విద్యార్థులకు స్టేట్ ర్యాంక్ రావడం చాలా సంతోషాన్నిచ్చిందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ప్రతిభను కనపర్చాలని విజ్ఞప్తి చేశారు అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో మండల ఎస్సై ఐలయ్య ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు ఉపాధ్యాయులు సోమ సుందర్ లింగరాజు రవి మహేష్ అశోకు రాధా సుమారాణి నరేష్ లింగయ్య పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై అర్వపల్లిలో రైతుల ధర్నా

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్18(ప్రభాత వార్త )*

కొంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా సరఫరా చేయడంలో పూర్తిగా



విఫలమైందని రాజకీయ నాయకులు మరియు ప్రజా సంఘాలతో కలిసి అర్వపల్లిజనగామ జాతీయ రహదారిపై రైతులు ధర్నా చేశారు.నెల రోజులు గడుస్తున్న జాజిరెడ్డిగూడెం మండల రైతులకు యూరియ కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా ఈ మొద్దు ప్రభుత్వం నిద్ర లేచి రైతుల కష్టాలు తీర్చాలని రోడ్లు ఎక్కి గోంతేత్తి అరిచారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి పై వాహనాలు నిలిపి వేశారు. పోలీసుల జోక్యంతో రైతులు ధర్నా విరమించారు.

## మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్18(ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం మండలములోని వివిధ పాఠశాలల నుండి ఉత్తమ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులుగా అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలునాయక్, ఎంయన్వో ప్రభాకర్, ఎంపీడీఓ ప్రతినిధి నర్సింహారాజు ఉపధ్యాయ సంఘాల బాద్యులు పాల్గొని ఘనంగా సన్మానించారు



## కామారెడ్డి డిక్లరేషన్ హామీని అమలు చేయాలి

### :మెపా రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న ముదిరాజ్

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్18(ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉండి ఎలాంటి రాజకీయ అవకాశాలు ఆశించకుండా న్యాయబద్ధంగా పోరాటం చేస్తున్న ముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చే కామారెడ్డి డిక్లరేషన్ హామీ నీ ప్రభుత్వం అమలు చేయాలనీ మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న ముదిరాజ్ అర్వపల్లి మండల కేంద్రంలో మెపా మండల అధ్యక్షులు సాయిని మనోహర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని ప్రశాంగించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ ల రిజర్వేషన్ సంబంధించిన జీ ఓ 15 కోసం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పలు మార్లు వినతి పత్రాలు, ర్యాలీలు చేయడం జరిగిందని ఈ స్థానిక ఎన్నికల్లోపు ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా నాయకులు దాసరి రమేష్ ముదిరాజ్,వీరయ్య ముదిరాజ్ మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*తుంగతుర్తి . సెప్టెంబర్ 19. ప్రభాతవా*

ప్రజల బాగాస్వామ్యం తో మహిళలకు సమగ్ర వైద్య ఆరోగ్య సేవలు అందించడం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్



లింగమూర్తి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వెంపటిలో వైద్య శిబిరం నిర్వహించి మాట్లాడుతూ మహిళల ఆరోగ్య జీవనశైలి మెరుగు పరచడం కోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం ఫ్యాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఉద్దేశ్యాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు . 98 మంది కిషోర బాలికలకు హెచ్ బీ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు . దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈఎన్టి, కంటి సమస్యలు ,రక్తపోటు ,మధుమేహం, నోటి వ్యాధులు ,రొమ్ము ,గర్భాశయ క్యాన్సర్ , గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు, టీబి, కుష్టు వంటి వ్యాధుల నిర్ధారణకు ప్రత్యేకత నిపుణులతో పరీక్షలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వైష్ణవి ,డాక్టర్ టి అర్చన ,డాక్టర్ సరళ ,డాక్టర్ కిరీటి ,డాక్టర్ మోనిక రాథోడ్ ,డాక్టర్ మధుప్రియ పాల్గొన్నారు

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని సన్మానించిన బిజెపి నాయకులు.

*తిరుమలగిరి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

సూర్యాపేట గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు ధరావత్ సంతోష్ నాయక్ తొండ గ్రామానికి చెందిన నెమరు గమ్ముల గౌతమ్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమైన సందర్భంగా హైదరాబాదులో వారిని కలిసి చాల్వాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భగవత్ బాలాజీ నాయక్ పుల్ సింగ్, ధరావత్ రవి నాయక్ డాక్టర్ సుబ్రహ్మణ్యం గిరిజన మోర్చా బృందం తదితరులు పాల్గొన్నారు.






## ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

*నాగారం సెప్టెంబర్ 19 ప్రభాత వార్త.*

మండల పరిధిలోని పసునూరు గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య యాదవ్ ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి



నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు చొరవతో మండలంలో అన్ని గ్రామాలకు కలిపి 18 యూనిట్ల ఐమాక్స్ లైట్లు వచ్చాయని అందులో భాగంగా నేడు ఈ ఐమాక్స్ లైట్లను ప్రారంభించినట్లు పేర్కొన్నారు మందుల సామెల్ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి మంజూరు అయినట్లు తెలిపారు సామెల్ గారి నాయకత్వంలో నియోజకవర్గం విశేషంగా అభివృద్ధి చెందుతుందని సూచించారు అన్ని గ్రామాలకు ఐమాక్స్ లైట్ల యూనిట్లను ఇచ్చినందుకు తనవంతు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ నజీర్ లైన్మెన్ దిగోజు విజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తలూరు వెంకటయ్య వ గిలి శెట్టి రామరత్నం మల్లెపాక రవీందర్ దుర్గయ్య మామిడి వెంకన్న పొదిలి వెంకన్న మామిడి శ్రీను సుధా గాని ఉమేష్ గ్రామపంచాయతీ సిబ్బంది చిత్తలూరు రమేష్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వాటర్ బాటిల్ పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

*తిరుమలగిరి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు మీడియా కొరకు క్యూ లైన్ లో ఉన్న



రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ బాటిల్లు అరటి పనులు పంపిణీ చేయాలని వారికి అండగా ఉండాలని చెప్పడంతో తిరుమలగిరి మండలం అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ ఆధ్వర్యంలో రైతులకు నీళ్లు పనులు పంపిణీ చేశారు అసమర్థ ప్రభుత్వం వల్ల రైతులకు యూరియా కొరత ఏర్పడిందని వెంటనే రైతులకు యూరియా సరఫరా చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో, రైతు కోఆర్డినేటర్ సంకేపల్లి నరోత్తం రెడ్డి , మాజీ గ్రంథాలయ చైర్మన్ మోడెపు సురేందర్, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి షకిల్ పాషా, జిల్లా జిల్లా యూత్ నాయకులు కందుకూరి ప్రవీణ్, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుకూరి బాబు, విద్యార్థి విభాగం నాయకులు పత్తేపురం త్రిశూల్, కారు పోతుల నరేష్, మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏమోజు రవీందర్ చారి, ఏమోజు మధు చారి, మోడెపు వీరన్న, ఆకుల వీరయ్య, ఎండి కాసిం, పోతురాజు కృష్ణ, దయ యాదవ్, కందుకూరు సోమేశ్, ఎర్ర గణేష్, బుసి పాక ఉదయ్, జోషి, వడ్డే శోభన్ బాబు , ఆర్కే, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలతోనే కార్మికుల సమస్యలను పరిష్కరించుకుందాం

*చౌటుప్పల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

ఐక్య ఉద్యమాలతోనే కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని, ఐక్యంగా భవిష్యత్తు ఉద్యమాలను నిర్వహించి అమలుకు నోచుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌కోటం రాజు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ మహాసభ చౌటుప్పల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్మిక జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన మహాసభల్లో ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. కార్మికులు పని సమయాల్లో మరణించినా,



సహాజ మరణాలతో పాటు పూర్తి అంగవైకల్యం వంటి సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. భవన నిర్మాణ రంగం సంక్షోభంలోకి నెట్టవడుతుందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ క్లైములను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి మల్లేశం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గోరిగె స్వాములు, ఎండి.పాషా, గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, కూరేళ్ల నర్సింహా, చీమకండ్ల శ్రీరాములు, గుణమోని రాములు, కల్వకుంట్ల శివ, కోట సంధ్యారాణా, ఆర్.మల్లేశం, రామచంద్రం, కృష్ణ, మారయ్య, జాంగీర్, నర్సింహా, సైతులు, భిక్షపతి తదితరులున్నారు.

# ముత్యాలమ్మ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం

*చౌటుప్పల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని మార్కడేయ నగర్‌లోని ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణం త్వరలో చేపట్టడం జరుగుతుందని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఈశాన్య ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లి చరిత్రను తెలయపర్చుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ నెల 22న దుర్గా ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో చింతకింది అంజయ్య, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఎరుకల బీమయ్య, ఎర్రసాని సతీష్‌కుమార్, ఎరుకల నరేష్, చింతకింది శేఖర్, ఊడుగు మల్లేశం, పల్సం ఉత్తరయ్య, పాశం రామాంజనేయులు, పాలకుర్ల స్వామి, ముత్యాల మోహన్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, ఎల్లంకి పాండు, ఎరుకల మల్లేశం, తోర్పునూరి మల్లేశం, ఊడుగు వెంకటేశం, ఎల్లంకి పాండు, మారుపాకల నరేష్, నాగరాజు, పల్సం సత్యం, లోకమోని మల్లేశం, సుర్వి రాములు, భరత్‌కుమార్, నర్సింహాచారి, అనంతుల నర్సింహా, ఎరుకల రాములు, రాజాపేట శ్రీశైలం, వెంకటేశం, ఆవుల అండాలు, బాలమణి, మారుపాకల యాదమ్మ, కేతమ్మ, శాలివాహణ సంఘం అధ్యక్షులు సిలివేరు వెంకటేశం తదితరులున్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక బృందాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రేనియర్ ఆఫ్ ఇండియా పాటుపడుందని ఆలీఫ్ సెక్రటరీ పద్మజ ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సన్థల సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒకరోజు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, మాధవి, భరత్‌రెడ్డి, గజం గోవర్ధన్, గజం సత్యనారాయణ, గజం సత్యం తదితరులున్నారు.

# సోషల్ మీడియా నందు ఇతరుల గురించి తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవు

*సూర్యాపేట, సెప్టెంబర్19, ప్రభాతవార్త:*

సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్ పెట్టి మనోభావాలు కించపరిచారు అని వచ్చిన ఫిర్యాదుపై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశాము అన్నారు.సోషల్ మీడియా నందు ఇతరుల గురించి తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవు అని సూర్యాపేట రూరల్ ది। రాజశేఖర్ తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్ పెట్టి మనోభావాలు కించపరిచారు అని వచ్చిన ఫిర్యాదుపై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశాము అన్నారు. ఇతరుల మనోభావాలు కించపరిచేలా ఫేస్బుక్ వాట్సప్ ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్ ఇలాంటి సోషల్ మీడియా నందు అనుచిత పోస్టులు పెడితే అలాంటి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇతరులస్వేచ్ఛనుమనోభావాలను కించపరిస్తే అవి చట్టరిత్య నేరమని అన్నారు. పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలని ఎవరు కూడా ఇలాంటి వాటివల్ల ఇబ్బందులు పడవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు సామరస్యంగా ఉండాలని ఎలాంటి విభేదాలకు పోకుండా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపినారు.

# అవార్డు బాధ్యతను మరింత పెంచుతుంది



*పెన్ పహాడ్, సెప్టెంబర్ 19 ( ప్రభాత వార్త )*

అవార్డు అనేది బాధ్యతలను మరింత పెంచుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జానయ్య, మండల తహసిల్దార్ ధారావత్ లాలునాయక్ పేర్కొన్నారు. మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల విద్యాధికారి నకిరేకంటి రవి అధ్యక్షత సన్మానం జరిగింది. ఎంపీడీవో ఎ జానయ్య, తహసిల్దార్ ధారావత్ లాలూ నాయక్ పాల్గొన్నారు. మండలంలో 17 మంది ఉపాధ్యా యులు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనరు. వారు కృష్ణ ప్రసాద్ జడ్.పి.హెచ్.ఎస్ పెన్ పహాడ్ , రాజేశ్వరి జడ్.పి.హెచ్.ఎస్ అనంతరం, భాస్కర్ రావు జడ్పీహెచ్ఎస్ అనాజిపురం, లింగయ్య జడ్.పి.హెచ్.ఎస్ గాజుల మల్కాపురం, ఎస్ కే మంజూర్ జడ్.పి.హెచ్.ఎస్ లింగాల, వీరారెడ్డి మోడల్ స్కూల్, సునీత కేజీబీవీ, చంద్రకళ పిఎస్ మాచారం, భద్రారెడ్డి పిఎస్ దుబ్బ తండ, మహేశ్వరి యుపిఎస్ చెట్ల ముకుందపురం, శ్రీనివాస్ రెడ్డి పిఎస్ లింగాల, యాదగిరి పిఎస్ గూడెపుకుంట తండా, శోభన్ బాబు పిఎస్ భాగ్య తండా, త్రివేద పిఎస్ దుబ్బ తండ, లక్షీ ్మనారాయణ పిఎస్ జంగంబడిగా, ఇటికాల నగేష్ పిఎస్ దుపహాడ్, పి వాణి పిఎస్ ధూపహాడ్‌మండలఅధికారులు, వివిధ ఉపాధ్యా య సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈ కార్యక్రమంలో జాతీ య ఉత్తమ ఉపాధ్యాయురాలు మారం పవిత్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీపాది ఉపేందర్,పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, జిహెచ్ఎం ఎండి జమాల్ షరీఫ్, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సంధ్యాల వినోద్ కుమార్, పిఆర్టియు ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, డిటిఎఫ్ మండల అధ్యక్షులు ఆనంద్ భాస్కర్, భూక్య సక్రు, సైదా బాబు







# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం పాటుపడాలి



*చౌటుప్పల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ నమ్మదకుమార్ అన్నారు. డి.నాగారం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాధమిక పాఠశాల విద్యార్ధులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో లయన్ సిలివేరు మంగయ్య దాతృత్వంతో సమకూర్చిన టై, బెల్టులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు తిరందాసు జగన్, ఎంఈఓ గురువారావు, మాజీ సర్పంచు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, ప్రదానోపాధ్యాయులు కోటిరెడ్డి నర్సింహారెడ్డి, మహ్మద్ పాషా, కాసుల వెంకటేశం, వేముల నర్సింహా, బోల్లోజు రాజు, చింతల ప్రభాకర్‌రెడ్డి, సిలివేరు శివ తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలి : జెడ్పీ సీఇఓ శోభారాణి



*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని జెడ్పీ సీఇఓ శోభారాణి అన్నారు. మండలంలోని చిమిర్యాల గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం సందర్శించి పరిశీలించారు. స్వచ్ఛతా ఈ సేవా కార్యక్రమంలో భాగంగా పాఠవాలల విద్యార్థులతో పాటు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, ఎంపిఓ నర్సింహారావు, పిఆర్ఎఈ జానయ్య, శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

*మోతె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త.*

.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఎంపీడీవో ఆంజనేయులు, ఎంఈఓ గోపాలరావు మాట్లాడుతూ ఉద్యోగస్తులు అంకితభావంతో పనిచేస్తే తప్పక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైందని, చదువు ద్వారానే వ్యక్తి సమాజంలో గుర్తింపు పొందుతాడని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభా బాయ్, బి.ఎల్.ఎన్. చారి, ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉట్కూ రు వెంకటరెడ్డి , డీ.లాలు ,సిహెచ్ సింహాద్రి , కోటేశ్వరరావు, వీరన్న, సాయికుమార్, బగ్గులాల్ , ఎం శ్రీను , బ్రహ్మచారి, శంకర్, నాగయ్య , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగ లోపు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేయాలి.

*.ఆలేరు సెప్టెంబర్ 19 ప్రభాతవా*

దసరా పండుగ లోపు ప్రతి గ్రామంలో సరిత గతిన ఇండ్ల నిర్మాణం చేసి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేయాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొని సీసీ రోడ్లను ప్రారంభించారు. పటేల్ గూడెం గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించి అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. సాయి గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పలు సమస్యలపై పర్యటించారు .తూర్పు గూడెం గ్రామంలో సిసి రోడ్డు పీర్ల



కొట్టాన్ని ప్రారంభించి అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. సారాజిపేట గ్రామంలో చెరువును పరిశీలించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంతపురి గ్రామానికి చెందిన కొరటూరి లక్ష్మీ ్మ అశోక్ లబ్ధిదారుల యొక్క ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొని ఇచ్చిన మాట ప్రకారం బీర్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దంపతులకు పట్టుబట్టలు యాట పొట్టేలును అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, మాజీ ఎంపీటీసీ అరె ప్రశాంత్, మాజీ ఎంపీపీ గందమాల అశోక్, బంద్రు జహంగీర్, మామిడాల ఆంజనేయులు, పిక్క శ్రీనివాస్,సంపత్, కర్రే అజయ్, పెరపు రాములు,జెట్టా సిద్దులు, గణేష్,సత్తిష్,

## అత్యుత్తరమైనది ఉపాధ్యాయ వృత్తి



*తుర్కపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవా*

ప్రపంచంలో అన్ని వృత్తుల కెల్లా అత్యుత్తమైనది ఉపాధ్యాయ వృత్తి అని తహసిల్దార్ దేశ్యా నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి లు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారి విరజాల మాలతి అధ్యక్షతన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కేవలం విద్యార్థులకే కాకుండా సమాజం మొత్తానికి ఆదర్శ పాయిరని వారి నడవడిక అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అనురాధ, రాజగోపాల్, ఇందిరా, వేణుగోపాల్ రావు, పులిజాల వీణ, రాణి, రేణుక, హారతి, దీప్తి, నిర్మల, రాజమైన అంబాజీ, జయప్రద, బికం సాహెబ్, వినోద రాణి, వాడపల్లి రమాదేవి, మల్లం చంద్రమోళి ,బారపాటి అశోక్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, బాలమణి ,స్వరూపారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎన్ డి డి బి చైర్మన్ ను కలిసిన మదర్ డైరీ చైర్మన్

*తుర్కపల్లి ,సెప్టెంబర్ 19 ప్రభాతవా*



హైదరాబాదులో ఎన్ డి డి బి చైర్మన్ మనీష్ షా ను శుక్రవారం తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నష్టాల్లో ఉన్న రైతులకు ఇవ్వవలసిన బకాయిలు, బ్యాంకు రుణం మొదలైనవి, ఎన్ డి డి బి ద్వారా త్వరగా పరిష్కరించాలని కోరినట్టు తెలిపారు. అందుకు ఎన్ డి డి బి చైర్మన్ వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు

## ఉపాధ్యాయులను సన్మానించిన వాసవి సేవా కమిటీ

*గరిడేపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :*

మండలంలోని పొనుగోడు జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను శుక్రవారం నేరేడుచర్లకు చెందిన వాసవి కన్యకా పరమేశ్వరి సేవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పొనుగోడు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మేకల సందీప్ ను ప్రత్యేకంగా సన్మానించారు. ఉపాధ్యాయులు జై ని నరసాకుమారి, సందీప్, సిహెచ్ వెంకటరెడ్డి, బి కోటేశ్వరరావు, సుధాకర్, రాజశేఖర్, పురుషోత్తములను శాలవలు, పూలమాలలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కందిబండ శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాసరావు, ఊటుకూరు నటరాజ్, ఉప్పల పుల్లయ్య, చెరుకు రాము తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి వెంటనే అమలు చేయాలి.



*. హుజూర్ నగర్ క్రైమ్, సెప్టెంబర్ 19, ప్రభాతవా*

శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి అదుపులోనికి తీసుకోవడం ,అలాగే నాగర్ కర్నూల్, నాంపల్లి బార్ అసోసియేషన్ ల సభ్యులైన సాయికుమార్, హనుమాన్ నాయక్ లపై ప్రతివాద కక్షి దారులు భౌతిక దాడికి పాల్పడి గాయపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తూ హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి వెంటనే అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దీక్షను భగ్నం చేసి అతన్ని అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ న్యాయపరమైన హక్కును సాధించుకొనుట కొరకు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ శాంతియుతంగా దీక్ష చేస్తున్న న్యాయవాదుల దీక్షను భగ్నం చేయడం దారుణమన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా మేలుకొని న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు పరచాలని డిమాండ్ చేశారు. తమ విధులు బహిష్కరణ కార్యక్రమానికి సహకరించాలని కోరుతూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ ్మ శారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లకు బార్ అసోసియేషన్ చేసిన తీర్మాన కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, సభ్యులు ధూళిపాల శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, కమతం నాగార్జున, కుక్కడపు సైదులు, పాలేటి శ్రీనివాసరావు, సైదా హుస్సేన్, పిడమర్తి చంద్రయ్య, రమణారెడ్డి, రామ లక్ష్మారెడ్డి, శ్రీను నాయక్, శివ కృష్ణ, ఆదాం సాహెబ్, అడవి రాముడు, రామారావు, మద్దుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

తల్లిదండ్రులు విద్యార్థుల చదు వుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించా లని యం.డి.ఆర్ పాఠశాల చైర్మ న్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, ప్రిన్సి పాల్ నలబోలు భూపాల్ రెడ్డి లు అన్నారు. పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లి దండ్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వ హించారు. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో తమ పిల్లలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇంటివద్ద చదివేలా చూడాలని, అలాగే ఉపాధ్యాయులు ఇచ్చిన హోంవర్క్ పూర్తి చేస్తున్నారా లేదా పర్యవేక్షి ంచాలన్నారు. ప్రతి విద్యార్థి చదువులో మరింత రాణించేందుకు కావలసిన అన్ని రకాల విద్యా బోధన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు అలాగే కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు పాఠశాలలో నిర్వ హించిన పరీక్షా ఫలితాలను తల్లిదండ్రులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పింగళి నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ఆ ఊరు ఓటర్ల పూర్తి జాబితా తప్పులే

*రాజాపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవా*

మండలం నమిల గ్రామంలోని పూర్తి ఓటర్ల జాబితా తప్పుగా ముద్రించబడింది. గ్రామంలో సుమారు 2230 ఓటర్లు ఉండగా, అందరి చిరునామాలో వీధి పేరు మధిర గ్రామమైన పిట్టల గూడెం గా ముద్రించ బడింది. ఈ విషయంలో గతంలో అనేకమార్లు అంగన్వాడీ టీచర్ల ఐన బి ఎల్ ఓ లు, గ్రామస్తులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఓటర్ల జాబితా తప్పుగానే ముద్రించబడి కొనసాగుతుంది. దీంతో ఓటర్ల జాబితా ఆధారితమైన పనుల విషయంలో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని నమిల గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు, యువకులు, విద్యార్థులు అన్ని వర్గాల వారు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పాల సంఘం డైరెక్టర్ గా శ్రీనివాస్ నామినేషన్

*మోటకొండూర్ సెప్టెంబర్ 19 ప్రభాతవా*

మోటకొండూర్ నల్గొండ రంగారెడ్డి మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ తరపున డైరెక్టర్ గా సుదగాని విజయ శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు బలపర్చిన అభ్యర్థి మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో మోటకొండూర్ మండల మాజీ ఎంపీపీ పైళ్ల ఇందిర సత్యనారాయణ రెడ్డి, కాటేపల్లి మాజీ సర్పంచ్ మంత్రి రాజు, మాజీ ఎంపీటీసీ ఏనుగు నాగిరెడ్డి,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కానుగుంటి కొమరయ్య, యూత్ అధ్యక్షుడు వడ్లకొండ సాయికిరణ్ గౌడ్, కానుగుంటి సోములు, సుధాగాని రమేష్ గౌడ్ , బండ అయిలయ్య మంత్రి దేవులు, పాల్గొన్నారు..

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

*ఆలేరు సెప్టెంబర్ 19 ప్రభాతవా*



ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షంలో భాగంగా శుక్రవారం సాయి గూడెం గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు.స్వచ్ భారత్ లో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శేషత్వ అమరేందర్, కార్యదర్శులు బైరి మహేందర్ ,కట్టా అమరేందర్ రెడ్డి, మండల కోశాధికారి కుండే గణేష్, మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన, నాయకులు చింత కింది శ్రీధర్ , భీమ గాని సంపత్ ,జి. శివకృష్ణ, గడ్డమీద సందీప్, కిషోర్, జి పరశురాములు శివ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుంది

*ఆలేరు సెప్టెంబర్ 19 ప్రభాతవా*

ప్రభుత్వం విద్య వైద్యానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య అన్నారు శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఐటిఐ కాలేజీలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు కాలేజీలో 89 మంది చదువుకొని ఉత్తీర్ణులు కావడం సంతోషకరమైన విషయమని అన్నారు. జీవితంలో మంచి ఉద్యోగాలు సంపాదించుకొని పేరు తీసుకురావాలని అన్నారు. ఎలక్ట్రిషన్ ద్వితీయ సంవత్సరం పూర్తయిన కూళ్ల ధీరజ్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరి కృష్ణ, రాజ్ కుమార్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, వట్టిపల్లి శ్రీనివాస్, అంగడి ఆంజనేయులు, కుళ్ళ నర్సింహులు, సిద్దులు, పవన్ పాల్గొన్నారు.

## పిల్లలకు పోషకాహారాన్ని అందించాలి

*గరిడేపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :*

పోషకాహార లోపంతో ఉన్న పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా ఆస్పత్రికి చెందిన చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాజ్ కుమార్ సూచించారు. గరిడేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం చిన్న పిల్లల వైద్య శిబిరంలో మాట్లాడారు. ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా చిన్నపిల్లలకు వైద్య శిబిరాన్ని నిర్వహించినట్టు తెలిపారు. శిబిరంలో 24 మంది చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. పోషకాహారం లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి వారికి ఏ విధమైన ఆహారం తీసుకోవాలనే విషయాలపై ఆయన తగిన సూచనలు చేశారు. హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న వారికి ఐరన్ టాబ్లెట్స్ ను అందించారు. చిన్నపిల్లలకు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలను క్రమం తప్పకుండా వేయించాలని కోరారు. వైద్యాధికారి వి నరేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాల పైబడిన వారికి నాన్ కమ్యూనికబుల్ వ్యాధులకు సంబంధించిన బిపి, షుగర్ పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. చిన్నపిల్లలకు సరైన పౌష్టిక ఆహారం అందించడం ద్వారా వారిలో మంచి ఎదుగుదలకు అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎన్ అంజయ్య గౌడ్, వెంకటరమణ, స్టాఫ్ నర్స్ యశోద, అంగన్వాడి సూపర్వైజర్ రేవతి, ఏఎన్ఎం అంజలి, పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన మహిళ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి .

### జిల్లా కలెక్టర్ ,తేజస్ నంద్ లాల్ పవార్ .

*సూర్యాపేట, సెప్టెంబర్18, ప్రభాతవార్త:*

ఆరోగ్యవంతమైన మహిళ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు.శుక్రవారం ఆయన చివ్వేంల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రం,మినీ గురుకుల పాఠశాలలను సందర్శించారు.పోషణ మాసం 2025 కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు నిర్వహిస్తున్న మెన్స్ ట్రీమింగ్ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ చివ్వేంల మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలోపాల్గొన్నారు.అధిక పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ఇంట్లో ఉన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు ప్రతిరోజు ఇచ్చేవిధంగా భర్తలకు, తండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు మెదడు అభివృద్ధి చెందే దశలో ఉంటుంది కాబట్టి మూడు నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఏమి నేర్పిస్తే భవిష్యత్తు అంతా అదే గుర్తుంటుందని, నిరక్ష ్యం చేయకుండా వారికి మంచి పోషక ఆహారం ఇస్తూ మంచి విషయాలు నేర్పించాలని సూచించారు.ఆర్ బి ఎస్ కే డాక్టర్లు పిల్లలకు ఆరోగ్య పరిక్షలు చేస్తున్నారా,ఎంతమంది గర్భిణీలు, బాలింతలు ఉన్నారు?అనికలెక్టర్, అడిగితెలుసుకున్నారు .అంగన్వాడి పిల్లలతో వారి పేర్లు, శరీర భాగాల పేర్లు, గ్రామం, జిల్లా పేర్ల గురించి పిల్లలను అడిగితెలుసుకున్నారు. అంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోనిర్వహిస్తున్నపరిహార్అభియన్,కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.వైద్యాధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసినప్పుడు ఎనిమియా సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి అంగన్వాడీల ద్వారా ప్రత్యేక పోషక ఆహారం అందే విధంగా చూడాలని సూచించారు. స్టాఫ్ హాజరు వివరాలు, ఏ యన్ సి రిజిస్టర్, మెడిసిన్స్ అదేవిధంగా హై రిస్క్ కేసెస్వివరాలను,అడిగితెలుసుకున్నారు. ఈ డి డి క్యాలెండరు పరిశీలించి,ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగే లా క్షేత్ర స్థాయి లో ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు.అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ మినీ గురుకుల బాలికల పాఠశాల సందర్శించారు. ఈ సందర్భంగా రెండో తరగతి విద్యార్థలను తెలుగు సబ్జెక్టు చదివించగా చక్కగా చదవడంతో పాటు, రైమ్స్ వచ్చా అని అడగగా అభినయంతో సహా రైమ్స్ పాడడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ బాగుంటుందా భోజనం మంచిగా పెడుతున్నారా అలాగే చదువు బాగా చెబుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ పరిశీలించారు. కిచెన్ షెడ్ పనులను దసరా సెలవులలోపు పూర్తి చేయాలని, అలాగే ప్రాంగణంలో నిర్మిస్తున్న హాస్టల్ భవనాలను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, తరగతి గదులలో సీలింగ్ ఫ్యాన్లు, లైట్లు మరమ్మత్తులు చేయించాలని ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రకాష్ రావు, ఎంపీడీవో సంతోష్ కుమార్, మెడికల్ అధికారి భవాని,సిడిపిఓ శ్రీవాణి, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఆర్ ఐ లు స్రవంతి, ఈఈశ్రీను,పంచాయతీ కార్యదర్శి విక్రమ్,సూపర్వైజర్ సునీత,అంగన్వాడీ టీచర్లు ఇందిర, యమున, ,తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

*పెన్ పహాడ్, సెప్టెంబర్ 19( ప్రభాత వార్త )*

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సొంతింటి కల నెరవేరుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు తూముల సురేష్ రావు తో కలిసి నిర్మాణ పనులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం వారు కొత్తగా మంజూరైన లబ్దిదారులకు రేషన్ కార్డులను అందజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మెడిమేలపు దామోదర్ రెడ్డి, ఆర్తి కేశవులు, కరీం,పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్,మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండేటి బిక్షం రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య శివ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అనుములపురి శ్రీనివాస్, భారత్ రెడ్డి, వెంకటనర్సు, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## శరీర దారుఢ్యతకు,మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి..

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్..

*నూతనకల్.. సెప్టెంబర్ 19 ప్రభాత వార్త..*

శరీర దారుఢ్యతకు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్షర పౌండేషన్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) తుంగతుర్తి నియోజకవర్గస్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికల ఖో ఖో క్రీడలకు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు.అనంతరం మండల విద్యాధికారి రాములు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగివున్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలని, విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడానికి ఉపాధ్యాయులు దిక్సూచిగా ఉండాలని కోరారు.విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో కూడా రాణించి ఉన్నతమైనటువంటి శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.మండల కేంద్రంలోని మినీ స్టేడియం ను పునరుద్ధరించి రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడానికి కృషి చేస్తానని తెలిపారు. క్రీడోత్సవాల బహుమతి ప్రధానానికి జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి, తీగల గిరిధర్ రెడ్డి,ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి లు దాతలుగా వ్యవహరించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, అక్షర పౌండేషన్ అధ్యక్షులు ఉప్పు నాగయ్య,చైర్మన్ యాస రామ్ రెడ్డి,అన్ని పాఠశాలల పీడీలు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఖాతా దారులందరూ బీమా కలిగి ఉండాలి

*మోతె సెప్టెంబరు 19 ప్రభాత వార్త..*

బ్యాంకు ఖాతాదారులందరూ భీమా కలిగి ఉండాలని ఎస్బిఐ డీజీఎం వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఆర్థిక అక్షరాభ్యాస కార్యక్రమంలో భాగంగా బ్యాంకు యొక్క సేవలను ఖాతాదారులకు వివరించారు.సంవత్సరానికి 436 రూపాయలతో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన కింద రెండు లక్షలు, సంవత్సరానికి 20 రూపాయలతో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రమాద బీమా కింద రెండు లక్షలు ఇవ్వడం జరుగుతుందని. 2014 నుండి 2025 వరకు తీయబడిన అకౌంట్ కేవైసీ అప్డేట్ కోసం బ్రాంచ్ కి వెళ్ళకుండా మినీ బ్యాంకులలో సరిచేసుకోవచ్చు అన్నారు. రైతులు పంట రుణాలు సకాలంలో చెల్లించి వడ్డీ లబ్ధి పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ఆర్ ఎం అనిల్ కుమార్. మేనేజర్ నారాయణ. ఎఫ్ ఐ మేనేజర్ మూర్తి, బ్రాంచ్ మేనేజర్ రమేష్, సిరికొండ ఎస్బిఐ సిఎస్పి శ్రీను, ఎఫ్ ఓ ఎస్ బి. శ్రీను, ఖాతాదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

### సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 19, ప్రభాస్ వార్త:*

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా జనరల్ ఆసుపత్రి వద్ద వారి ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్లు మొదలగు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత ఐదు నెలల నుంచి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న 126 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు రావడం లేదని పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. గత ఐదు నెలల నుండి వేతనాలు రాకపోవడం వల్ల ఇంటి కిరాయి కట్టలేక, పిల్లలకు స్కూల్ ఫీజులు కట్టలేక, కిరాణా సరుకులు కొనలేక అవస్థలు పడుతున్నామని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే జనరల్ ఆస్పత్రిలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీని నియమించాలని వారి సమస్యలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ ను పలుమాలు కలిసి వినతిపత్రం అందజేసినప్పటికీ కలెక్టర్ స్పందించకపోవడం సరికాదని అన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రావాల్సిన వేతనాలు విడుదల చేయాలని వారు తెలిపారు. ఆస్పత్రి సూపరిడెంట్ తో మాట్లాడి తక్షణమే ఉద్యోగుల జీతాలు తక్షణమే చెల్లించే విధంగా బాధ్యతలు బాధ్యతలు తీసుకోవాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎండి పాషా, మహిళా నాయకురాలు హేమలత జేఏసీ నాయకులు రామారావు, నర్సిరెడ్డి, నాగయ్య, సాగర్, విజయ్, సాయి, రమాకాంత్, క్రాంతి, సతీష్, అనిల్, నవీన్, సందీప్, జానకి రాములు, భరత్, వీరేష్ ,మధు తదితరులు పాల్గొన్నారు



## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

*మోతె. సెప్టెంబర్ 19 ప్రభాత వార్త..*

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవడం వలన పుట్టే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ రమేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి సశక్త కుటుంబం అభియాన్ లో భాగంగా ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం లో పాల్గొన్నారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, పిల్లల ఎదుగుదల, పోషణ స్థితి, సాధారణ ఆరోగ్య సమస్యలను పరిశీలించి తగిన సూచనలు అందజేశారు. గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పని వైద్యపరీక్షలు, సమతుల ఆహారం, సురక్షి త ప్రసవం, టీకాలు, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు.

## ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది ఎమ్మెల్యే మందుల సామేలు

*మద్దిరాల/ సెప్టెంబర్ 19: ప్రభాతవార్త :*

ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండలఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో పూలమాలతో మెమొంటోతో సత్కరించి సన్మానించారు అనంతరం మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంను పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించుకునే విధంగా గ్రామంలో 53 ఇండ్లు మంజూరు గాక 25 ఇండ్లు పూర్తయ్యాయని 13 ఇండ్లు స్లాబ్ లెవల్లో ఉన్నాయని మూడు దర్వాజా లెవెల్ లో ఉన్నాయని మిగతావారు నిర్మించుకొనుటకు తయారవుతున్నారని అన్నారు అదేవిధంగా రామచంద్రపురం గ్రామంలో నుండి బతుకమ్మ ఘాటు వరకు రోడ్డు నిర్మాణం కొరకు 50 వేల రూపాయలను తన సొంతంగా ఇచ్చారు బతుకమ్మ ఘాట్ వరకు కరెంటు లైన్ లైటులను మంజూరు చేశారు 365 జాతీయ రహదారి నుండి రామచంద్రపురం గ్రామ వరకు రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చారు ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఎనిమిది లక్షల సిసి రోడ్డు మంజూరు అయిందని తెలిపారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీఅధికార ప్రతినిధి అనేపర్తి జ్ఞాన సుందర్ మండల పార్టీ అధ్యక్షుడు ముక్కల అవిలమల్లు యాదవ్ గుడిపాటి సైదులు ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి ఎంఈఓ కాట్ల రవికుమార్ పిడి సిద్ధార్థ రఘుపతి జాని తిరుమలేష్ అంజయ్య గ్రామస్తులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## నా భార్య, నా పిల్లలు నాకు కావాలి

### విలేకరుల సమావేశంలో భర్త షేక్ రసూల్ ఆవేదన

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా నాగారం మండలానికి చెందిన ఓ మహిళను 2015 వ సంవత్సరం లో కులాంతర వివాహం చేసుకున్నానని కానీ ఇటీవల తనను పట్టించుకోవడంలేదని వరంగల్ జిల్లాకు చెందిన షేక్ రసూల్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివాహం అనంతరం తనకు ఇద్దరు సంతానం కలిగారని,భార్య తనను వద్దనుకున్నా కానీ పెద్దమనుషుల సమక్షంలో పిల్లలను ఇస్తే తీసుకుంటానని తెలిపారు. రెండేళ్ల క్రితం ఉద్యోగం వచ్చిందని అనంతరం తనను పట్టించుకోవడంలేదని వాపోయారు.



ఉద్యోగం రాకముందు చదువుల నిమిత్తం లక్షలు ఖర్చు పెట్టానని పేర్కొన్నారు. గతంలో తనపై హత్యా ప్రయత్నం చేసిందని, ఆమె నుంచి తనకు ప్రాణహాని ఉందని న్యాయం చేయాలని అధికారులను కోరారు.

## యూరియాను అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం..

### మోడీ తెలంగాణ రైతుల పట్ల వివక్షతను విడనాడాలి..

### ఎమ్మెల్యే మందుల సామేల్..

*నూతనకల్...సెప్టెంబరు 19 ప్రభాతవార్త..*

తెలంగాణ రాష్ట్రం పట్ల, రైతుల పట్ల ప్రధాని మోడీకి గల వివక్షతను విడనాడాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు యూరియాను అందించడంలో పూర్తిగా విఫలమైందని, రాజకీయ లబ్ధి కోసమే కొన్ని



రాజకీయ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ పై దుష్ప్రచారం చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రానికి యూరియాను అందించేది కేంద్ర ప్రభుత్వమేనని తెలంగాణకు ఇవ్వవలసిన యూరియా శాతాన్ని ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తూ తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నిరక్ష్య ధోరణి మార్చుకొని రాష్ట్రానికి యూరియాను అందజేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు మండల యూత్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి నాయకులు గుగులోత్ కృష్ణా నాయక్ దరిపెల్లి వీరన్న తో ఖుకునూరి సైదులు గౌడ్ కృష్ణ ప్రశాంత్ కట్ల మల్లారెడ్డి చురుకంటి చంద్రారెడ్డి భూరెడ్డి సంజీవరెడ్డి పగిళ్ల అశోక్ రెడ్డి తాడూరి లింగయ్య నగర కంటి వెంకన్న లింగాల రామచంద్రయ్య అనంతుల నాగలింగం నెల్లుట్ల మహేష్ గణేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం అవే తిప్పలు.

*ఆత్మకూర్ (ఎస్) సెప్టెంబర్ 19, ప్రభాత వార్త.*

యూరియా కోసం ఎన్ని రోజులు గడిచిన రైతుల తిప్పలు మాత్రం తప్పడం లేదు. శుక్రవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ వద్ద టోకెన్లు పంపిణీ చేస్తారని సమాచారంతో తెల్లవారకముందే మహిళలు పురుషులు వేరువేరుగా క్యూలైన్లలో నిలుచున్నారు. 8 గంటల వరకు పురుషుల క్యూ లైన్ పాఠశాల గోడ వద్దకు చేరింది. దాదాపు 800 మంది కీ పైగా ని రైతులు క్యూ లైన్ లో నిలిచి ఉండగా పోలీసులు వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీచేసి మళ్ళీ యూరియా వచ్చినప్పుడు తీసుకువెళ్లాలని సూచించారు. కాగా గత రెండు రోజుల క్రితం టోకెన్లు జారీ చేసిన రైతులకు మాత్రం ఈరోజు యూరియాను పంపిణీ చేశారు.

## దేశ ప్రజలు రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

*తుంగతుర్తి. సెప్టెంబర్ 19. ప్రభాతవా*

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవాపక్ష కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో ని



ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నారాయణ దాసు నాగరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి మరిన్ని సేవలు అందించాలని అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా ఉండేవిధంగా మోడీ అహర్నిశలు పనిచేస్తున్నారని అన్నారు దేశ ప్రజలు రాబోయే రోజుల్లో కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వమే ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డం ఉప్పలయ్య ,సత్యనారాయణ ,లింగస్వామి ,వెంకటేశ్వర్లు ,కత్తుల నాగేష్ ,సంకృనాయక్ ,రమేష్ ,బిజీ వై ఎం నాయకులు నరేష్, మధు ,ఉపేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పండ్లు వాటర్ బాటిల్ పంపిణీ

*నూతనకల్.. సెప్టెంబర్ 19 ప్రభాతవార్త...*

మండల కేంద్రంలోని పిఎసిఎస్ కేంద్రం వద్ద యూరియా కోసం ఎండలో



క్యూలో నిలుచున్న రైతులకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పండ్లు వాటర్ బాటిల్ అందజేసినా అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య మాట్లాడుతూ రైతులకు యూరియాని అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విపులమయ్యావని అన్నారు యూరియా కోసం రైతులు వేకువ జామునే మేల్కొని అన్ని పనులు వదులుకొని వచ్చి పడిగాపులు గాసినప్పటికీ యూరియా దొరకడం లేదని రైతుల దుస్థితిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బత్తుల సాయిల్ గౌడ్ చూడు లింగారెడ్డి గాడుదుల లింగరాజు యాదవ్, కొచ్చర్ల బాబు, మొగుళ్ళ వెంకన్న, విజయ్ కుమార్ బొడ్డు వెంకన్న కనకటి మహేష్ ఉప్పుల వీరు యాదవ్ శ్రీహరి సాగర్ మహేష్ పాల్గొన్నారు

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

*తుంగతుర్తి . సెప్టెంబర్ 19. ప్రభాతవా*

స్తమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రిటైర్డ్ పెన్షనర్ భవనంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నేటి బాలలను రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే వారు ఉపాధ్యాయులే అని అన్నారు. ఈ సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులు గా ఉషారాణి ,విఘ్నేశ్వరి ,సుజాత ,నరేందర్ ,కల్పన, కార్తిక్ రెడ్డి ,వెంకట్ రెడ్డి ,సునీత , అస్ర ఫర్విన్ ,నాగేశ్వరి ,వెంకట్ రాములు ,ధనలక్ష్మి ,ఉమారాణి లను పూలమాలతో శాల్వాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎంఈఓ బోయిన్ లింగయ్య.డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు , జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సుధీర్ రెడ్డి ,వెంకట మల్లు ,రవీందర్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం మద్దిరాల

*సెప్టెంబర్ 19 ప్రభాత వార్త:*

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు రక్షణ



కేంద్రంలో అభివృద్ధి చేసిన నాణ్యమైన వరి, పెసర విత్తనాలను సరఫరా చేసి విత్తన ఉత్పత్తిని గ్రామాలలో ప్రోత్సహించేందుకు మండలంలోని చిన్న నేమిల ముకుందపురం రెడ్డిగూడెం గ్రామాలలో నాణ్యమైన విత్తనం పంటలను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వి శ్రీధర్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తమని విత్తనం ఎంత నాణ్యతగా ఉంటే రైతుకు లబాసాటిగా ఉంటుందని తెలిపారు. గ్రామాల్లోని వరి కే ఎన్ ఎం 16 38 క్షేత్రాలను పరిశీలించి వరి పంటలో ఆకు నల్లి సుడిదోమ ఉధృతి గమనించి నివారణకు స్పైరో మెసిపెన్ ఒక మిల్లీలీటర్ నీటికి చొప్పున పైమె ట్రోజిన్ 0.6గ్రాముల లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కంప సాగర్,ఏ రాములమ్మ, మండల వ్యవసాయ అధికారిని అనిషా రూహి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు కుతుబుద్దీన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరన

*ఆత్మకూర్ ( ఎస్ )సెప్టెంబర్ 19 ప్రభాతవా*

మ్తండలంలోని కోటపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని 120 మంది విద్యార్థులకు రూ.50 వేలు విలువ గల క్రిడా దుస్తులను శుక్రవారం అమెరికా హరిజోనాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తున్న సూర్యాపేటకు చెందిన ప్రవాసాంధ్రుడు వాసా విశ్వేశ్వరరావు అందించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుండా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.కృష్ణయ్యతో కలిసి విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా గుండా రమేష్ మాట్లాడుతూ, తన శిష్యుడు విశ్వేశ్వరరావు సామాజిక బాధ్యతతో ఇలాంటి విరాళం అందించడం ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పుల్లయ్య ,నూనె యుగంధర్, ఉపాధ్యాయులు రమాకాంత్, అరుణ, సౌజన్య, ఏ.శంకర్, ఫరూక్, సైదులు, పీఈటీ సైదులు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది కాళ్లు రెండు మొండాలతో వింత గొర్రె పిల్ల జననం

*ఇనుగుర్తి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానంలో చెప్పినట్లు ఇప్పటి వరకు అక్కడక్కడ కొన్ని వింత సంఘటనల గురించి వినే ఉంటాం. ఏనుగు ఆకారంలో పంది పుట్టడం, రెండు తలల దూడ జన్మించడం, కోతి రూపంలో మనిషి జన్మించడం లాంటివి వినే ఉంటాం ఇప్పుడు మండల కేంద్రంలో కూడా అలాంటి ఒక వింత సంఘటనే ఒకటి చోటుచేసుకుంది వివరాలలోకి వెళితే మండల కేంద్రంలోని గొర్రెల కాపరి ఆవుల వెంకన్న కు ఓ గొర్రెల మంద ఉంది అయితే వాటిలో ఓ గొర్రె శుక్రవారం ప్రసవించి రెండు తలలు ఎనిమిది కాళ్లతో వింత గొర్రె పిల్లకు జన్మనిచ్చింది ఆ విషయం ఆ నోటా, ఈ నోటా అందరికీ తెలిసి గ్రామ ప్రజలందరూ ఆ వింత గొర్రెపిల్లను చూడడానికి తరలివెళ్లారని సమాచారం కాగా ఎనిమిదికాళ్ల వింత గొర్రెపిల్ల పుట్టిన కొద్దిసేపటికే మృతిచెందిందని యజమాని వెంకన్న తెలిపారు